నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 5, నవంబర్ 2023 | 16 పేజీలు




## జిల్లాకు చేరుకున్న కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన వ్యయ పరిశీలకుడు సంతోష్‌కుమార్




16లో...

# హుజూర్‌నగర్‌లో ప్రచార జోరు




- ప్రచార రధాలతో ప్రధాన అభ్యర్థుల ప్రచారం
- పార్టీ చేరికలకు ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్
- ప్రచారంలోకి బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. నియోజకవర్గంలోని 7 మండలాల్లో ప్రధాన పార్టీల ప్రచార రధాల మైక్ మోతలతో అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతుంది. ప్రధాన పార్టీల మధ్య ఈసారి పోటీ నువ్వా నేనా అన్నట్లు హుజూర్‌నగర్ రాజకీయాలు మారాయి. జిల్లాలో ఆంధ్రా సరి హద్దు ప్రాంతమైన హుజూర్‌నగర్ నియోజకవర్గంలో హుజూర్‌నగర్, మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలాలు ఉన్నాయి. నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మూడుసార్లు 2009, 2014, 2018లలో గెలిచారు.

2వ పేజీలో...

- అభ్యర్థుల హోరాహోరీ ప్రచారం
- 1967లో మునుగోడు నియోజకవర్గం ఏర్పాటు
- ఖరారు కాని వామపక్ష, బిజెపి అభ్యర్థులు




# మునుగోడుపైనే అందరి దృష్టి



**ప్రభాతవార్త సూర్యాపేట :** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం చేపట్టారు. అందరి దృష్టి మునుగోడు నియోజకవర్గంపైనే ఉంది. 1967లో నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుండి నియోజవర్గంలో వివిధ పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో తమ అధిపత్యాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బిఆర్ఎస్, బిఎస్పీ, కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రచారం ముమ్మరం చేశారు. వామపక్షాలకు సంబందించి సిపిఐ అభ్యర్థిని నేటికి ఖరారు చేయలేదు. బిజెపి కూడా అభ్యర్థిని అధికారికంగా ప్రకటించకపోవడంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. రెండు రోజులుగా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతున్నప్పటికి సిపిఐ, బిజెపి అభ ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆశావాహులు నిరాశ చెందుతున్నారు. ఒకవైపు ప్రచారం చేస్తున్నప్పటికి అభ్యర్థులను ప్రకటించకపోవడం కొంత మేరకు పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది.

వివరాలు 2వ పేజీలో...

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు : కలెక్టర్



16

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు

- సిద్దిపేట, సిరిసిల్లను మించి అభివృద్ధి చెస్తా
- బిఆర్ఎస్ హామీలకు మళ్లీ మోసపోవద్దు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



16

## ఎన్నికల నిర్వహణలో అక్రమ రవాణా, ప్రలోబాల నివారణకు కృషి : జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే



16

# మునుగోడుపైనే అందరి దృష్టి

మొదటి పేజీ తరువాయి

కా ంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 2009లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీగా గెలుపొందారు. 2014లో మునుగోడు నుండి మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లో ఎమ్మెల్యేగా గెలుపొంది 2022లో రాజీనామా చేసి బిజెపిలో చేరారు. దీంతో ఉప ఎన్నిక నిర్వహించారు. అదే సంవత్సరం అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై విజయం సాధించారు. ఇటీవల కాలంలో రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తిరిగి మునుగోడు నుంచి పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న సమస్యలు అన్ని పరిష్కరిస్తాని ప్రజలకు హామీ ఇస్తూ ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులను ఇంటింటికి తెలియపరుస్తున్నారు. కాంగ్రెస్ హాయంలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. తనను ఆశ్వీరదించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం ముమ్మరం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 2022 అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది, తిరిగి బరిలో నిలిచారు. పార్టీ మెనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఉప ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొంది చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ తనను ఆశ్వీరదిస్తే మిగిలిపోయిన పనులను కూడా పూర్తి చేస్తానని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రచార రథాలతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలల్లో పర్యటిస్తున్నారు. బిఎస్‌పి అభ్యర్థి అందోజు శంకరాచారి ఉప ఎన్నికల్లో పోటీ చేశారు. 4,500ఓట్లు సాధించారు. ఆయన సేవలను గుర్తించిన బిఎస్‌పి పార్టీ అదిష్టానం తిరిగి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించింది. ఊరూరా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ప్రజలకు హామీలను ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం మునుగోడు నియోజకవర్గంలో త్రిముఖ పోటీ జరుగుతుంది. సిపిఐ, బిజెపి అభ్యర్థులను ప్రకటిస్తే ప్రచారం మరింత ఊపందుకొనుంది. ఉప ఎన్నికల్లో వామపక్షాలు, బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చాయి. ప్రస్తుతం ఒంటరిగానే పోటీకి దిగుతుండటంతో ఆయా పార్టీ అభ్యర్థుల మధ్య ఉత్కంఠ పోరు జరుగనుంది. బిజెపి నుంచి పలువురు అభ్యర్థులు టిక్కెట్ల కోసం పోటీపడుతున్నారు. ప్రచారం కొనసాగిస్తున్నప్పటికి అధికారికంగా అభ్యర్థులను మాత్రం ప్రకటించలేదు. మునుగోడు నియోజకవర్గంలో చండూరు, మర్రిగూడెం, నాంపల్లి, గట్టుప్పల్, సంస్థానారాయణపురం, చౌటుప్పల్ మండలాలు ఉన్నాయి. నియోజకవర్గంలో 2,50,965మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 1,25,504, మహిళలు 1,25,452, థర్డ్ జెండర్స్ నలుగురు ఉన్నారు. 1967లో నియోజకవర్గం ఏర్పాటు అయింది. ఇప్పటి వరకు జరిగిన 10 ఎన్నికల్లో 5సార్లు కాంగ్రెస్, మరో ఐదుసార్లు సిపిఐ గెలుచుకున్నాయి. ఉప ఎన్నికల్లో మాత్రం బిఆర్ఎస్ అభ్యర్థి గెలిచిన సంగతి తెలిసిందే. 1967, 1972, 1978, 1983 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు కాంగ్రెస్ తరపున పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఎన్నికైయ్యారు. 1985, 1989, 1994లో సిపిఐ నుంచి ఉజ్జని నారాయణరావు గెలుపొందారు. 1999లో పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, 2004 పల్లా వెంకట్‌రెడ్డి, 2009లో ఉజ్జని యాదగిరిరావు గెలుపొందారు. మునుగోడు నియోజకవర్గంలో హెమాహేమీలు ఉండటంతో వివిధ పార్టీల మధ్య ఎన్నికల ప్రచారం హోరాహోరీగా కొనసాగుతుంది. ప్రజలు ఎవ్వరిని ఆశ్వీరదిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# అర్ధ నగ్నంగా రిక్షా తొక్కుత వచ్చి నామినేషన్ వేసిన పూస శ్రీనివాస్



**భువనగిరి ప్రభాతవార్త :** ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన రెండో రోజున తెలంగాణ పునర్నిర్మాణ పార్టీ అభ్యర్థి పూస శ్రీనివాస్, కెసిఆర్ ప్రభుత్వ పాలనకు నిరసనగా శరీరం మీద అంగిలేకుండా లుంగీ మీద రిక్షా తొక్కుకుంటూ అర్ధ నగ్నంగా తన అనుచరులతో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఎన్నికల కార్యాలయం వద్దకు చేరుకొని భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి ఆత్మహత్యలకు ప్రభుత్వం కారణమైందని ఆరోపించారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ ఇండ్లు ఇస్తానని చెప్పి మోసం చేశారని దళితులను ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ దగా చేశాడని అన్నారు. భువనగిరి పట్టణంలో మెడికల్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోసం చేసే దగా కోరు కేసీఆర్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమే తెలంగాణ పునర్నిర్మాణ పార్టీ లక్ష్యం అని పూస శ్రీనివాస్ అన్నారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు బాల మల్లేష్ యాదవ్, బండారు సుమన్, శివ, రాజు, కళావతి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో జోరందుకున్న ప్రచారం









మొదటి పేజీ తరువాయ

అయితే కాంగ్రెస్ అధిష్టానం సూచనల మేరకు ఇక్కడ ఎమ్మెల్యే పదవికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా చేసి నల్లగొండ ఎంపిగా పోటీ చేసి గెల వడంతో ఇక్కడ ఖాళీ అయిన అసెంబ్లీ స్థానానికి 2019లో ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికల్లో కాం గ్రెస్ అభ్యర్థిగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పోటీ చేయగా అప్పటి టిఆర్ఎస్ పార్టీ (ప్రస్తుత బిఆర్ఎస్) అభ్యర్థిగా 2018లో మొదట పోటీ చేసి ఎన్నిక ల్లో ఓడిపోయినా శానంపూడి సైదిరెడ్డి రెండవసారి ఉప ఎన్నికల్లో 43వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. తిరిగి మరోసారి జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య హోరాహోరీ పోరు మొదలైంది. నియోజకవర్గంలో ఎంతో మంది స్థానిక సంస్థల ప్రతినిధులు మొదట కాం గ్రెస్‌లో గెలిచి అధికార పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేని విధంగా 7 మండలాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఏర్పడ్డారు. గత నెలరోజులుగా తిరిగి బిఆర్ఎస్ నుంచి కాం గ్రెస్‌లోకి పార్టీ మారిన ప్రజా ప్రతినిధులు చేరడంతో ఈ రెండు పార్టీల మధ్య నియోజకవర్గ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఏ ప్రజా ప్రతినిధి ఏ పార్టీలోఉంటారో, చేరతారో తెలియని అయోమయ పరిస్థితి ప్యాకేజీ రాజకీయాలు ప్రారంభమయ్యాయని గుస గుసలు వినపడుతున్నాయి. నియోజకవర్గంలో ఇప్పటి వరకు పోటీ చేసే ప్రధాన పార్టీల అభ్యర్థులుగా కాంగ్రెస్ నుంచి ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి నుంచి నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్‌గాపని చేసిన చల్లా శ్రీలతారెడ్డిలు కాగా నియోజకవర్గంలో ఓజో ఫౌండేషన్ పేరుతో పిల్లుట్ల రఘు కొన్ని సంవత్సరాలుగా సేవ, అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థులకు పోటీ పరీక్షల ఉచిత శిక్షణలతో ఏదైనా ప్రధాన పార్టీ ద్వారా పోటీ చేయాలని ప్రయత్నించి చివరకు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా గెలుపు కోసం ప్రచారం చేయడం జరుగుతుంది. హుజూర్‌నగర్ అసెంబ్లీకి ఈ నాలుగు పార్టీల అభ్యర్థులే గత కొన్ని రోజులుగా ప్రచారాల జోరు కొనసాగిస్తున్నారు. బిఎస్‌పి అభ్యర్థిగా నేరేడుచర్ల ప్రాంతానికి చెందిన రాపోలు నవీన్‌ను ప్రకటించినా ఇంత వరకు నియోజకవర్గంలో ప్రారంభమైనట్లు ఎక్కడ కనపడలేదు. బిజెపి అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత చల్లా శ్రీలతారెడ్డి నియోజకవర్గంలో రెండు రోజులుగా ప్రచారం ఉధృతం చేశారు. అందులో భాగంగా ఆమె నియోజకవర్గకేంద్రంలో పార్టీ నాయకులతో సమన్వయ సమావేశాలతో పాటు ప్రచారాన్ని ప్రారంభించారు. దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఉన్న ద్విముఖ పోటీ కాస్తా బిజెపి అభ్యర్థి రాకతో త్రిముఖ పోటీగా మారనుంది. ఇక వామపక్ష పార్టీలో సిపిఐ కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకుని ఖమ్మంలో ని కొత్తగూడెంలో పోటీ చేస్తూ మిగతా చోట్ల కాంగ్రెస్‌కు మద్దతు తెలపగా ఇక మరొక వామపక్ష పార్టీ సిపిఎం ఈసారి కాంగ్రెస్‌తో పొత్తు కుదరక పోవడంతో ఒంటరిగా పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆ పార్టీవర్గాలు ప్రకటించాయి. హుజూర్‌నగర్‌లో సిపిఎం పార్టీ పోటీ చేయడానికి సిద్ధమైనట్లు తెలిసినా ఇంత వరకు ఆ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థిని ప్రకటించలేదు. ఏది ఏమైనా ఈసారి హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో మద్యం, ధన ప్రవాహం ఏరులై పారే అవకాశముందని స్థానిక నేతలు, ప్రజలు పేర్కొంటున్నారు.

# నాడు ముగ్గురు ప్రత్యర్థులు

# నేడు ఒకే వేదికపై మిత్రులు



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు ఉండరు అన్న నానుడికి చక్కని ఆలేరు బీఆర్ఎస్ నాయకులు ఉదాహరణ ఉన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు వ్యక్తులు వివిధ పార్టీల నుండి పోటీలో ఉన్నారు. టీఆర్ఎస్ నుండి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ బూడిద భిక్షమయ్యగౌడ్, బీఎస్పీ నుండి కల్లూరి రామచంద్రయ్యల మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉండేది ఆ ఎన్నికల ప్రచారంలో ముగ్గురు హోరాహోరీగా, పోటా పోటీగా ప్రచారం నిర్వహిస్తూ మాటల యుద్ధం చేశారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి విజయం సాధించింది. నేడు పోటీ పడ్డ అభ్యర్థులు మిత్రులుగా ఒకే వేదికపై ఉండడం రాజకీయ విశ్లేషకులకు విస్మయం కలిగిస్తుంది. నాడు ఓడిపోయిన ఇద్దరు అభ్యర్థులు టీఆర్ఎస్‌లో చేరి ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రజలను కోరడం విశేషం.

# మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్

## కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో మడమ తిప్పకుండా ప్రజలకు నిరంతరం సేవ చేస్తుందని ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండలంలోని రాగిపల్లి, సర్వేపల్లి, తిమ్మాపురం, ఆత్మకూరు, సింగారం, మురిపిరాల, మొదుగుంట, కాల్వపల్లి, కొట్టికల్, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ .. అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోయిందని, అభివృద్ధి కంటే సంపాదనపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించారని అన్నారు. పదేండ్లుగా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని, ప్రజలు సరైన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ వైఫల్యాలను గడప గడపకు వివరిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ మెనిఫెస్టో ఆరు గ్యారెంటీ పథకాలను



ప్రజలకు వివరించాలని కోరారు. ఆయన వెంట స్థానిక ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాసా లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, ఆత్మకూరు సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్యతోనే నియోజకవర్గ అభివృద్ధి - ఎంపిపి



నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రస్తుత శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యతోనే నియోజకవర్గ పూర్తి స్థాయి అభివృద్ధి సాధ్యమవుతుందని నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతునిచ్చి గెలిపించి మన ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి పరచుకునేందుకు అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. శనివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో చిరుమరి లింగయ్య గెలుపుకు అందరూ సహకరించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలు అభివృద్ధి జరగలేదని దుష్ప్రచారం చేస్తున్న వారు ఒక్కసారి పట్టణాన్ని నాటు నేడు అని పోల్చి చూస్తే తెలుస్తుందని అన్నారు. చిన్న చిన్న ఇరుకైన రోడ్లతో ఇక్కట్లు పడుతున్న ప్రజలకు రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ వంటివి ఏర్పాటు చేసి పట్టణకేంద్ర అభివృద్ధికి పూనుకున్న చిరుమర్తి నే గెలిపించాలని, విపక్షాల అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని, ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిటిసిలు పుల్లెంల ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీధర్, కోఆప్షన్ సభ్యుడు వాజిద్ అలీ, ఉపసర్పంచ్ సిరిపంగి స్వామి, పట్టణ శాఖ అధ్యక్షుడు కోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీపివాసులు, నడింపల్లి నాగరాజు, బండారు రామలింగం, సుధాకర్, బండారు రమేశ్, ఇడుకుళ్ళ భిక్షమయ్య, పల్లెర్ల నాగ రాజు, తడకమళ్ళ భిక్షమయ్య, బండారు మురళి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా మహాలక్ష్మి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవము



నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త

ఎన్నో వ్యయప్రయాసకోర్చి మర్యాద పురుషోత్తముడు శ్రీరాముని ఆలయాన్ని స్వర్ణ రిపై నిర్మించిన చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన ఉంద్రలింగారెడ్డి, స్థానిక ఎంపిటిసి భాగ్యమ్మ దంపతులు తమ పరిచయస్తులు, సన్నిహితులు, దాతల సహకారంతో కొండ క్రింద శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానాన్ని నిర్మించారు. దాదాపు కోటి రూపాయల వ్యయంతో దేవాలయాలను నిర్మించి వాటి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ రామదాసు అనిపించు కుటున్నారు. ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో అమ్మవారి ప్రతిష్ఠాపన శనివారం సంపూర్ణ మయ్యింది. ఈ నెల 2వ తేదీ నుండి ప్రారంభ మయిన ప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారంతో పూర్తయ్యాయి. ఉత్సవాలలో భాగంగా ఉదయం ప్రాణ ప్రతిష్ఠ హోమములు, కలాన్యాస హోమములు, పుష్యమ నక్షత్రయుక్త ధనుర్ లగ్నంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ప్రతిష్ఠ, మధ్యాహ్నం దృష్టికుంభం, శ్రీ లక్ష్మీనారాయణ శాంతి కళ్యాణము, గోమాల దర్శనం, నేత్రోన్మీలనము, అమ్మవారి దర్శనం, సామూహిక కుంకుమార్చన, తీర్ధప్రసాదగోష్ఠి, అన్నప్రసాద వితరణ, మహదాశీర్వచనం ఇత్యాది కార్యక్రమాల అనంతరం అమ్మవారి దర్శనం భక్తులకు కల్పించారు. కక్కిరేణి , మాంద్ర , చిన్న తుమ్మలగూడెం గ్రామాల శివారు ప్రాంతము - స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో మరెక్కడా లేని విధంగా సుమారు 6 అడుగుల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠించ బడుతున్నదని, 5 మాసముల క్రితమే పట్టాబి రామచంద్రస్వామి దేవాలయాన్ని ప్రతిష్టించిన తాను తన గురువు కీ॥శే॥టి.పి యాదగిరి స్వామి ఆశయం మేరకు అమ్మవారి దేవాలయం నిర్మించాలన్న ఆశయ సాధన కోసం భక్తుల సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించామని లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు తెలిపారు. రామాలనిర్మాణ సమయంలో కొందరు స్వార్ధ పరుల కారణంగా చెరసాలకు కూడా వెళ్ళవలసి వచ్చిందని కానీ భగవంతుడే తనకు అండగా ఉన్నాడని ఆయన అన్నారు. ఈ రెండు ఆలయాలను యాదగిరిగుట్ట విశ్రాంత ప్రధానార్చకులు కారంపూడి నరసింహ్మాచార్యుల పర్యవేక్షణలో స్థానిక కక్కిరేణి గ్రామ అర్చకులు కారంపూడి చెన్న కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ పాంచరాత్ర ఆగమ సిద్ధాంతానుసారంగా నిర్వహించ బడుతున్నాయని ఆయన అన్నారు. ఆలయాల అభివృద్ధి కొరకు భక్తులు ఉదారస్వభావంతో ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు.

# వీరేశం గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## : ఏఐసిసి ఎన్నికల పరిశీలకులు పర్వేజ్ కొన్న

రామన్నపేట, నవంబరు4 ప్రభాతవార్త

నకిరేకల్ నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే ,కాంగ్రెస్ పార్టి ఎన్నికల అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఏఐసిసి ఎన్నికల పరిశీలకులు పర్వేజ్ కొన్న పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రామన్నపేట మండల కేంద్రంలో నిదానపల్లి సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డితో సహా 150 కుటుంబాలు మాజి ఎమ్మెల్యే వేముల వీరేశం ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టిలో చేరారు. వారికి ఎన్నికల పరిశీలకులు పార్టి కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి అదికారంలోకి రావడం ఖాయమన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యేగా వీరేశంను గెలిపించే భాద్యత ప్రతి కా ంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టి ఎళ్లవేళలా అండగా నిలిచిందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టితోనే పేదలకు అబ్ధి చేకూరుతుందని అన్నారు. నకిరేకల్‌లో కా ంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



### తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలి..

నకిరేకల్ నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే ,కాంగ్రెస్ పార్టి ఎన్నికల అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రజలకు స్వేచ్ఛ, లబ్ధి చేకూరుతుందని అన్నారు. అపోహలు, అనుమానాలకు తావు లేదని కాంగ్రెస్ జెండా పట్టిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని, కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని హామి ఇచ్చారు. స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టి వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని. కా ంగ్రెస్ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు 90శాతం కాంగ్రెస్ వైపే ఉన్నారని వార్ వన్ సైడ్ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టి 6 గ్యారంటిల పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. నకిరేకల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిగి మల్లారెడ్డి, మహిళా విభాగం మండల అద్యక్షురాలు గాదె శోభారాణి, పట్టణ అద్యక్షులు ఎండి జమీరుద్దీన్, గంగుల వెంకట రాజిరెడ్డి, జినుకల ప్రబాకర్, వనం చంద్రశేఖర్, పున్న రమేశ్, పూస బాల కిషన్, ఆకవరపు మదుబాబు, బత్తుల కృష్ణగౌడ్, జెల్లా వెంకటేశం, గోదాసు పృధ్విరాజ్ , ఎండి అక్రమ్, ఎండి రెహాన్ తదితరులు పాల్గొన్నారు.

### పార్టిలో చేరిన వారిలో..

ఉపసర్పంచ్ నారపాక లక్ష్మణ్ ,వార్డు సభ్యులు కొండ పద్మ మల్లేశం, కడారి మల్లెశం, బాషమల్ల బాలరాజు, మాజి సర్పంచులు కొండ బుచ్చిబాబు గౌడ్, బీమన పోయిన చంద్రయ్య, నాయకులు కొండా అశోక్, కొండా చిన్న శీను, కొండ సంతోష్, కట్టగురి ప్రసాద్‌బాబు, కొండ నరేందర్, కొండ చిన్న బిక్షపతి, కొండ భీమయ్య, నారపాక అశోక్, వలమల మల్లయ్య, బొడిగె రంగమ్మ, పబ్బతి ఆంజనేయులు ,గుత్త మధుసూదన్‌రెడ్డి, పోతగోని కిష్టయ్య, వీరమల్ల బిక్షం తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

నల్లగొండ రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త



కొంచం ప్రోత్సాహం అందిస్తే చాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీయవచ్చు. ఇది ఎంతో మందికి ఆదర్శనీయం అవుతుంది. ఇదే నేడు జరిగిన జిల్లా స్థాయి రోల్‌ప్లే పోటీలలో విదితమైంది. నల్లగొండ జిల్లా స్థాయి రోల్ ప్లే పోటీలలో స్థానిక పానగల్ పాఠశాల విద్యార్థులు విజయఢంకా మ్రోగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ కుమారి మాట్లాడుతూ శనివారం జిల్లా కేంద్రంలోని డైట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రోల్ ప్టే పోటీలలో భాగంగా "హెల్త్ గ్రోయింగ్ " థీమ్‌లో పాఠశాలకు కరోంది విద్యార్థులు "హెల్త్ ఈజ్ వెల్త్" అనే అంశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ బహుమతి పొందారు. ఈ నెల 9న హైద్రాబాదులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. కేవలం ఒక్క రోజు సమయంలోనే విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయులకు, విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.

# దేవరకొండలో కాంగ్రెస్ గెలుపు తధ్యం

## -నాగభూషణం

చింతపల్లి ప్రభాతవార్త:



దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అన్నారు. చింతపల్లి మండలం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు యాచారం రవీందర్ గౌడ్‌తో పాటు తెలుగుదేశం పార్టీ మండల శాఖలో గల రెండు వేల మందిని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తూ మండల అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో బాలు నాయక్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి పార్టీ కండువాని కప్పి పార్టీలోకి బాలు నాయక్ ఆహ్వానించి, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ దొంతం సంజీవరెడ్డి, వింజమూరు మాజీ సర్పంచ్ వాంకుడవతో శక్రు నాయక్, గజ్జల వెంకట రెడ్డి, తిరుపతి నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో బిజెపి అధిక్యత తధ్యం

## - శ్రీలతారెడ్డి

గరిడేపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో గరిడేపలి ్ల మండలం నుంచి భారతీయ జనతాపారీ ్ట అధిక్యం సాధించే దిశగా నాయకత్వం ముందుకెళుతుందని బిజెపి అసెంబ్లీ అభ ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలకేంద్రంలో భారతీయ జనతాపారీ ్ట మండల బూత్ కమిటి అధ్యక్ష, కార ్యదర్శులశక్తి కేంద్ర ఇంఛార్ ్జలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోస పూరిత వాగ్దానాలతో, కపట నాటకాలతో కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వాన్ని పాతాళంలో పాతిపెట్టాలన్నారు. ఎలక్షన్‌లో బిజెపి కార్యకర్తలు సైనికుల్లా కాషాయజెండా రెపరెపలాడించడానికి సర్వశక్తులొడ్డాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఇంఛార్ ్జ ఎమ్మెల్సీ రవికుమార్, అసెంబ్లీ ప్రభారి రమేష్, బొబ్బా భాగ ్యరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, అంబాల నరేష్, బాల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, నర్సి ంగ్ అంజయ ్య, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, మండల కమిటి నాయకులు పాల్గొన్నారు.

# టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ రాష్ట్ర కో.ఆర్డినేటర్‌గా కే.ఎల్.ఎన్.ప్రసాద్

*కోదాడ రూరల్, ప్రభాతవార్త ::*

టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ రాష్ట్ర కో.ఆర్డినేటర్‌గా కోదాడకు చెందిన న్యాయవాది తెలంగాణ మున్సిపల్ కౌన్సిలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కౌండిన్యగౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్ నియామకం అయ్యారు. శనివారం రాష్ట్ర కో.ఆర్డినేటర్‌గా నియమిస్తూ ఆ కమిటీ రాష్ట్ర చైర్మన్ మధుయాష్కిగౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమంలో నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ .. తన నియామకానికి సహకరించిన ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే పద్మావతికి, మధు యాష్కిగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కేఎల్ఎన్ ప్రసాద్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, టీపీసీసీ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మైనార్టీ నాయకులు షేక్ బషీర్, తదితరులు పాల్గొన్నారు.






# తండ్రి గెలుపుపై తనయుడు ప్రచారం

*మునగాల, ప్రభాతవార్త :*

తండ్రి ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లమల్లయ్య యాదవ్ గెలుపుకై తనయుడు గొల్లం కళ్యాణ్‌యాదవ్ శనివారం ప్రచారంలోకి దిగి మునగాలలో ఇంటింటికి గడప గడప గెలుపు కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్తూ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు వస్తే అమలు చేసే పథకాలపై కరపత్రం ద్వారా ఓటర్లను చైతన్య పరుస్తూ తమ తండ్రిని మరోమారు గెలిపించాలని ఆయన కోరారు. కోదాడ నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ తమరిలో ఒకరిగా కలిసిపోయేటటు వంటి మల్లయ్య యాదవ్‌ను మరోమారు ఆశీర్వదించాలని అన్నారు.తొలుత మండలం కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు తోగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, పోడెం కృష్ణ, ఎల్.పీ.రామయ్య, వెంకయ్య, కుమార్, నర్సింహారావు, శివాజీ, చింతకాయల ఉపేందర్, తోగరి సీతారాములు, వెంకటేశ్వర్లు, శివ, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల్లో కాంగ్రెస్ నాయకుల పూజలు

*నడిగూడెం, నవంబర్ 4 (ప్రభాతవార్త):*



కోదాడలో కాంగ్రెస్ అభ్యర్థి నల్లమాద పద్మావతి గెలుపును కాంక్షిస్తూ మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టూ ప్రక్కల గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. గెలుపు ఖాయమని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. గ్యారెంటీ కార్డులను చూపిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మసీదులు, చర్చీల్లో కూడా పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మిమల్లేష్‌యాదవ్, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, నాయకులు వెంకట్‌రెడ్డి, నాగరాజు, కాసాని వెంకన్న, రాంరెడ్డి, శేఖర్‌రెడ్డి, లింగరాజు, విజయరామరావు, రాము, పుల్లయ్య, ప్రతాప్‌రెడ్డి, లింగయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజున రెండునామినేషన్‌లు దాఖలు

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*

నామినేషన్‌ల ప్రక్రియ మొదలైన రెండవ రోజున ఇద్దరు స్వతంత్ర్య అభ్యర్థులు తమ నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారికి శనివారం దాఖలు చేశారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన తండు ఉపేందర్ కోదాడ మండల పరిదిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన గంగిరెడ్డి కోటిరెడ్డిలు స్వతంత్ర్య అభ్యర్థులుగా తమ నామినేషన్‌లను దాఖలు చేశారు.

# ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మండల ప్రచార పర్యటనను విజయవంతం చేయాలి

*అనంతగిరి (ప్రభాతవార్త):*

ఈనెల 5,6,7వ తేదీలలో జరిగే అనంతగిరి మండల ప్రచార పర్యటనను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ.. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్ అధ్యక్షతన జరిగే ఈ ప్రచార కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు అందరూ పాల్గొని, ప్రచార పర్యటనను విజయవంతం చేసి మండలంలో ఎక్కువ మెజారిటీతో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాయిల సింగవరం గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యురాలు కొల్లు స్వప్న పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నిరంతర కృషి

*చౌటుప్పల్, నవంబర్ 4 (ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల్లో మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీలోని వార్డు కమిటీల కార్యవర్గం, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం శనివారం లక్కారంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, పందుల రాజేష్, కళ్లెం దయాకర్, పల్సం శ్రీను, బండమీది వెంటకేశం, యూసుఫ్, పెద్దగోని రమేష్‌గౌడ్, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్‌గౌడ , కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, చింతల సాయిలు, బొబ్బిళ్ల మురళి, పాలగుడు వెంకన్న, మహిళా నాయకురాలు అబ్బాస్ బేగం , వెలుగు రాంబాబు, శివ తదితరులు పాల్గొని రానున్న ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేలా సైనికుల్లా పనిచేయాలని తీర్మానించారు.

# కాంగ్రెస్ గడప గడపకు ప్రచారం

*మునగాల, ప్రభాతవార్త :*



మునగాల మండల పరిధిలోని బరాకత్‌గూడెం, కృష్ణనగర్, నారాయణగూడెం గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ గడప గడప ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరు లబ్ధి పొందారని, మరోమారు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి తమను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజలలోకి తీసుకుపోయి వారిని చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలకదిండు, పందిళ్ల నాగిరెడ్డి, శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, కొలిశెట్టి బుజ్జిపాపయ్య, వీరబాబు, పనస విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల వితరణ

*బీబీనగర్, నవంబర్ 4 (ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలో ఎర్రోజు చంద్రమౌళి తల్లి ఇటీవల మృతి చెందారు. చంద్రమౌళి సైతం అనారోగ్యంకు గురి కావడంతో ఆస్ప త్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా కుంగిపోయిన విషయాన్ని పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి.మోయిన్ దృష్టికి తీసుకెళ్లగా, సమకూర్చిన నిత్యవసర సరుకులను శనివారం సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, తుమ్మల నర్సింహారెడ్డి, ఎలుగల నరేందర్‌లు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.

# జిల్లాలో రెండవరోజు నాలుగు నామినేషన్లు దాఖలు

*ప్రభాతవార్త సూర్యాపేట:*





నామినేషన్ల స్వీకరణలో భాగంగా శనివారం జిల్లాలో నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా తండు ఉపేందర్, గంగిరెడ్డి కోటిరెడ్డిలు నామినేషన్లు వేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో పోతుల యాదగిరి ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో దేవర జానయ్య రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి రెండు రోజులుగా ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే సమయంలో ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు.

# సర్పంచ్, వైస్ ఎంపీపీ కాంగ్రెస్‌లో చేరిక

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*

కోదాడ వైస్ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, మండల పరిధిలోని రెడ్ల కుంట గ్రామ సర్పంచ్ సాధినేని లీలా అప్పారావులు శనివారం పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ నల్లమాద ఉత్తంకుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలి

భువనగిరి (ప్రభాతవార్త):



పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఈవీఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగ్‌లో తక్కువ కాకుండా 50 ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తరేత్వత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్‌లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యురీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై ఈవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీ ప్యాట్‌లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్‌పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రల్ యూనిట్, వీవీ ప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, మాక్ పోల్ సందర్భంగ కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లలో ఏదైనా పనిచేయకపోయిన దానిని మాత్రమే మార్చాలని, పోలింగ్ జరిగే సందర్భంలో మాత్రం ఏది పనిచేయకపోయినా అన్నింటిని మార్చాలని, ఈ సందర్భంగా మాక్ పోల్ తిరిగి నిర్వహించాలి, కానీ ఒక్కొక్క అభ్యర్థికి ఒక ఓటును మాత్రమే వేయించాలని తెలిపారు. ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం-7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సదర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్‌లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ హరినాధ రెడ్డి, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు.

## బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడిగా కంచర్ల శ్రీనివాస్ రెడ్డి

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా కంచర్ల శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ శనివారం ఉత్తర్వులు అంద జేశారు. డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఉత్తర్వుల కాపీని శ్రీనివాస్ రెడ్డికి అందజేసి అభినందించారు. ఇప్పటివరకు అధ్యక్షునిగా కొనసాగిన నాగిర్తి రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో రాజాపేట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొందుగుల సర్పంచి కంచర్ల శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా రాజాపేటలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు అభినందించారు.

# కట్టా లింగారెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

: ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మాడ్గులపల్లి, నవంబర్ 4 (ప్రభాతవార్త):

మాడ్గులపల్లి మండలానికి చెందిన గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్టా లింగారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాలరెడ్డి, జడ్పీటిసి పుల్లెంల సైదులు ద్వారా విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈసందర్భంగా నిర్వహించిన కట్టా లింగారెడ్డి అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు. అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మాడ్గులపల్లి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు లింగారెడ్డి అందించిన సేవలు మరువలేనివని ఆయన మృతితో కాంగ్రెస్ పార్టీ పెద్దదిక్కును కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్య నిర్వాహక అధ్యక్షుడు పుల్లెంల నర్సింహా, డిసిసి ఉపాధ్యక్షుడు మునుగోటి యాదగిరి, సీనియర్ నాయకుడు సిద్దార్థ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, పింగళిరెడ్డి, కట్టా వెంకటరెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, రాఘవరెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి గెలిపించాలి : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, నవంబర్ 4, (ప్రభాతవార్త)



నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి గెలిపించాలని నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలం లోని భాస్కర్లబావి, పిట్టం పల్లి గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని ఓటర్లను కలిసి ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న పెండింగ్ సమస్యలను ఎన్నో పరిష్కరించానని, ఇంకా మిగిలివున్న పనులను ఎన్నికలు పూర్తి కాగానే మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి పనులను పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, చింతల సోమన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె ఎసి సైదిరెడ్డి, సర్పంచులు చిన్నపాక పరశురాములు, పసుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నామినేషన్

-వేలాదిమంది తరలిరావాలి


మాడ్గులపల్లి, నవంబర్ 4 (ప్రభాతవార్త):

నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటిసి పుల్లెంల సైదులు తెలిపారు. శనివారం నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని మాడ్గులపల్లి మండల కేంద్రంతో పాటు చెర్వుపల్లి, దాచారం, కొత్తగూడెం, ఇందుగుల, గ్రామపంచాయతీలలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి వార్డుకు ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసుకుని ప్రతి 20 కుటుంబాలకు ఒక్కరిని ఇన్‌చార్జిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7న నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి నామినేషన్ కార్యక్రమంలో వేలాదిమంది తరలివచ్చి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లెంల నర్సింహ్మా, డిసిసి ఉపాధ్యక్షుడు మునుగోటి యాదగిరి, సీనియర్ నాయకుడు సిద్ధార్థరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, పింగళిరెడ్డి, కట్టా వెంకటరెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, రాఘవరెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బచ్చుపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

నకిరేకల్, నవంబర్ 4, (ప్రభాతవార్త



మండలంలోని మంగళపల్లికి చెందిన పలువురు వివిధ పార్టీలకు రాజీనామా చేసి ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, నకిరేకల్ కా ంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి వీరేశం కాంగ్రెస్ కండువాను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అంతటి పిచ్చయ్యగౌడ్,గాదరి ప్రసాద్, గాదరి శివశంకర్, పెరుమాళ్ల రాజశేఖర్, షేక్ జాని, నర్సింగ్ శ్రీకాంత్, షేక్ అప్సర్ ఉన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం

నాగార్జునసాగర్, నవంబర్ 04,(ప్రభాతవార్త):

నాగార్జునసాగర్ నందికొండ 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న ఆరు సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగయ్య, ఒర్సు నరసింహారావు,రామకృష్ణరెడ్డి, టైలర్ చంద్రకాంత్, జయరాం, మీసేవ సుమన్, తిరుపతి వెంకటేశ్వర్లు, దేరంగుల కృష్ణ, ముజీబ్,వేణు, శివాజీ, రోషన్, శంకర్, శివ, తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్‌లోకి జోరుగా వలసలు

## భారీగా చేరిన కార్యకర్తలు

చందంపేట,4నవంబర్, (ప్రభాతవార్త):

దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలోని బొల్లారంపట్టి , బాపన్ మోట్ తండా గ్రామానికి చెందిన వివిద పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీలో వలసల జోరు పెరిగింది.ఏ ఊరికి వెళ్లినా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టడంతోపాటు రానున్న ఎన్నికల్లో బాలు నాయక్‌ను గెలిపించుకుని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ టిపిసిసి మెంబర్ , పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, ,జెడ్పీటిసి అభ్యర్థి నేనావత్ బుజ్జి లచ్చిరాం నాయక్ అభివృద్ధితో తాము సైతం అభివృద్ధిలో భాగస్వాములం అవుతామని అన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థి ఏనాడు తమను పట్టించు కోలేదని అంటూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. శనివారం బొల్లారంపట్టికి చెందిన 50కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలువబోతున్నాయని, అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి



గెలిపించాలని కోరారు. వలసలతో దేవరకొండలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ ప్రాంత నక్కల గండి ప్రాజెక్టును పూర్తి చేసే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని బాలు నాయక్ అన్నారు. అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేవరకొండలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం అని,రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి పంతులాల్,నందు ఆర్కి, వర్డు నెంబర్లు సరియ, భారతి, రవి, అమరయా, లక్ష్మి, వెంకటి, లచ్చు, చందు, రవీందర్, హనుమ, నాను, బాసు, మోతీలాల్,కుమార్, తేజు, అశోక్, బిచ్చ,నరియా, ఈ రామన్, పిలియా, బాలు,పంతులు, అమర్‌సింగ్, రాజు ,తదితరులు పాల్గొన్నారు.




# నల్లగొండలో రెండవ రోజు ఏడు నామినేషన్ దాఖలు

నల్లగొండ అర్బన్, నవంబర్ 04, (ప్రభాతవార్త):




జిల్లాలో నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. నల్లగొండ నియోజక వర్గానికి సంబంధించిన అభ్యర్థుల నుండి నామినేషన్ దాఖల స్వీకరణకు నల్లగొండ ఆర్‌డిఓ కార్యాలయంలో రెండవ రోజైనా శనివారం ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉన్న గడువు సమయం ముగిసే వరకు ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్ వేశారని ఆర్‌డిఓ రవి తెలిపారు. ఇండిపెండెంట్‌గా సొల్లేటి ప్రభాకర్, రెండు సెట్లను, రేకుల సైదులురెండు సెట్లను, జి.వెంకట లక్ష్మణ్, చింతకింద స్వామి కుమార్ ఒక్కొక్క సెట్టుగా ఇండిపెండెంట్‌గా నామినేషన్లు దాఖలు వేశారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ నుండి వడ్డెబోయిన సైదులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల సందర్భంగా ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నల్లగొండ నియోజకవర్గం తిప్పర్తిలో బిఆర్ఎస్‌కు షాక్

తిప్పర్తి, నవంబర్ 04, (ప్రభాతవార్త):

తిప్పర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 50 కుటుంబాలు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. బద్ధం సుధీర్ మరియు ఎంపిటిసి పల్లె ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీకి చెందిన 50 కుటుంబాలు శనివారం నల్లగొండలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆదిమలం సురేష్, వంగూరిగిరి, కిన్నెర అంజి, వంగూరి కిరణ్, కిన్నెర అంజయ్య, కిన్నెర కాశిరాములు, వంగూరి మల్లయ్య, పల్లె నాగయ్య,కిన్నెర రాము, ఆదిమూలం నాగయ్య, కిన్నెర నాగయ్య, వంగూరి జానయ్య, పల్లె నాగయ్య, పల్లె జానీ, చెరువుపల్లి వంశీ, సురేష్,పల్లె సంపత్, కిన్నెర



విఘ్నాన్, మంద జ్ఞానేశ్వర్, వంగూరు బన్నీ, కొండేటి హరికిష్ణ, పల్లె శివ, దారమల్ల విక్రం, నల్ల సైదులు, నల్ల సురేష్, లక్ష్మయ్య, పల్లె కృష్ణయ్య, వంగూరి గుణశేఖర్, కందికంటి సత్తయ్య, కిన్నెర రామచంద్రు, మేడి గణేష్, బిక్షమయ్య, పల్లె నాగయ్య, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా బద్ధం సుధీర్

జనని ఫౌండేషన్ చైర్మన్ బద్ధం సుధీర్



**తిప్పర్తి, నవంబర్ 04, ప్రభాతవార్త:** తిప్పర్తి మండల కేంద్రానికి చెందిన ముదును ప్రదీప్ భార్య రమణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు తుండడంతో ఆ యొక్క కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించారు. జనని ఫౌండేషన్ చైర్మన్ బద్ధం సుదీర్ ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లెఎల్లయ్య, ఆదిమూలం ప్రశాంత,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆదిమల్ల సురేష్, వార్డు మెంబర్ జాకటి భాస్కర్, వంగూరి గిరి, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు చింతకుంట్ల నాగరాజు, నవిశెట్టి లక్ష్మణ్, రాగిబాలు, ఫజల్ తస్సరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సమక్షంలో నాయి బ్రాహ్మణులు చేరిక

తిప్పర్తి, నవంబర్ 04, (ప్రభాతవార్త):

తిప్పర్తి మండల కేంద్రంలోని చిన్నాయగూడెం చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన 21కుటుంబాలు నాయి బ్రాహ్మణులు శనివారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్ధం సుధీర్, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు చింతకుంట్ల నాగరాజు ఆధ్వర్యంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో చేరారు.సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు ఆరు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలంగాణ రాష్ట్రంలో కోమటిరెడ్డి వెంకటిరెడ్డి చేసే సేవా కార్యక్రమాలు గతంలో 20 సంవత్సరాలుగా నల్లగొండ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడం ప్రతి ఊరికి లింకు రోడ్లు ప్రతి రెండు ఊర్లకు సబ్‌స్టేషన్‌లో గ్రామానికి రైతుకు పంటలకు కాలువలు తెప్పించిన ఘనత వెంకట్‌రెడ్డిగాని వారు అన్నారు. ఈకార్యక్రమంలో చింతకుంట్ల మధు, రవి, శ్రీను, వెంకన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆకలి తీరుస్తున్న కేతావత్ లాలు నాయక్ ఫౌండేషన్

...32వ రోజుకు చేరిన 5రూపాయల భోజన పథకం


దేవరకొండ,4నవంబర్,(ప్రభాతవార్త):



పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో దేవరకొండ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలు నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలవద్ద గత అక్టోబర్ నెలలో ప్రారంభించిన కేతావత్ లాలు నాయక్ ఫౌండేషన్ 5రూపాయలకే భోజన పథకం ఆదివారం నాటికి 32వ రోజుకు చేరింది. ప్రతి రోజు మధ్యాహ్నం 300మందికి పైగా నిరుపేదలకు భోజనం అందిస్తున్నారు. స్థానికంగా అవసరమైనవారికే కాకుండా ఇతర ప్రాంతాలనుండి పట్టణానికి వచ్చిన ఎంతోమందికి సైతం ఈ ఫౌండేషన్ ద్వారా కడుపునింపుతుంది. 5రూపాయలకే భోజనాన్ని అందిస్తూ కేతావత్ లాలు నాయక్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల ఇంచార్జి సందే యేసు ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొంకు శంకర్, ప్రధాన కార్యదర్శిగా గ్యార మహేష్, ఉపాధ్యక్షులుగా కొడుకూటి రామకృష్ణ, కొడుకూటి శివ, కోశాధికారిగా గ్యార జంగయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా కొంగరి శివ, కార్యదర్శిగా కొడుదుటి గణేష్, గౌరవ సలహాదారులుగా కొడుదుటి శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్యార పోశయ్య, కోడిదుటి చంద్రయ్య, కోడిదుటి జంగయ్య, గ్యార యాదయ్య, గ్యార యాదగిరి, కోడిదుటి లక్ష్మణ్, గ్యర వెంకటయ్య, గ్యార సురేష్, గ్యార పెద్ద నరేష్, గ్యార శంకర్,, గ్యార చిన్న నరేష్, కోడిదుటి సైదులు, గ్యార చింటు, గ్యార ఓంకార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాలు నాయక్ విజయం నల్లేరు మీద నడకే

-చెట్టపల్లి హరిప్రసాద్

చింతపల్లి ప్రభాతవార్త:

దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ విజయం నల్లేరుమీద నడకేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు చెట్టపల్లి హరిప్రసాద్ అన్నారు. చింతపల్లి మండల యువజన నాయకులు చెట్లపల్లి హరిప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలు నాయక్‌ను, అఖిల భారత జాతీయ ఆదివాసీ కో ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వద్యా దేవేందర్ నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా శాలువాతో సన్మానించారు. దేవరకొండ నియోజకవర్గనంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో విజయ దంక మోగించి, దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరం కాయమన్నారు. బాలు నాయక్ టికెట్ వచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగంటి రాము శ్రీశైలంలో తన తలా నీలాలు సమర్పించి, స్వామివారి ప్రసాదాన్ని బాలు నాయక్‌కు అందజేశారు. వారి వెంట కొప్పుల రామకృష్ణ, గూడెల్లి కోటేష్, మొహమ్మద్ అజ్జర్, కొప్పుల శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.



# అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**గతాన్ని మరిచి కోమటిరెడ్డి సోదరులపై నోరుచేసుకోవద్దు**

**రాజకీయ భవిష్యత్తును అందించిందే కోమటిరెడ్డి బ్రదర్స్**

*నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త*



పదవులకోసం పైసలకోసం కేసీఆర్‌కు అమ్ముడు పోయిన చిరుమర్తి లింగయ్యకు కోమటిరెడ్డి సోదరులను విమర్శించే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, సీనియర్ నాయకులు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి , మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య,తదితరులు అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిరుమర్తికి రాజకీయ భవిష్యత్తు కల్పించిన కోమటిరెడ్డి సోదరులను మరిచి పోయి మానసిక స్థితి సరిగా పనిచేయకనే వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మొదలు పెట్టారని ఇది ఓడిపోతున్నాననే భావన నుండి వచ్చిన మాటలేని అని వారు అన్నారు.ఒక సాధారణ కార్యకర్త స్థాయినుండి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదగానికి కారకులైన వారిపట్ల దుర్భాషలాడడంతో పాటు తన కార్యకర్తలు కూడా అనుచి వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది ఎన్నికల నియ మావళికి , నైతికతకు విరుద్ధమని అన్నారు. ఎవరికి వారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలని, స్థోమత లేకున్నా ఆనాడు జడ్‌పిటిసి స్థానానికి , ఎమ్మెల్యే స్థానానికి మన వాడు అన్న భావనతో ఆనాడు ఎందరో సీనియర్ నాయకులు ఉన్నప్పటికి వారిని పట్టించుకోకుండా కేవలం మన గ్రామ వాసి అన్న సెంటిమెంటుతో ప్రోత్సహించారని వారు పేర్కొన్నారు. కోమటిరెడ్డి సోదరులపై వట్టి నిందలు వేస్తే దాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తమ ఓటు అనే ఆయుధంతంనే వారికి పూర్తి బుద్ధి చెబుతారని అన్నారు.బిఆర్ఎస్ నుండి ఓడిపోతే కేసీఆర్ గుమ్మం కూడా తొక్కనివ్వడు కానీ కోమటిరెడ్డి సోదరులు ఎప్పుడు వచ్చినా సోదరునిలా ఆహ్వానిస్తారని అన్నారు. మచ్చలేని నాయకుడినని ప్రచారం చేసుకుంటున్న చిరుమర్తి అవినీతి చిట్టాను ఆధారాలతో సహ బయటపెట్టగలమని ఈ సందర్భంగా వారు అన్నారు.భక్తుల కోరికలను తీర్చే చెర్వుగట్టు రామలింగస్వామి పుణ్యక్షేత్రంలో తన సమీప బంధువుకు మేలు చేకూర్చడానికి రెండు సంవత్స రాలనుండి వేలంపాటను నిర్వహించక పోవడం, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో భాగంగా లక్షల రూపాయలు లంచం తీసుకుని గుండు కొకరిని నియమించి దేవుడిని కూడా దోచుకుంటున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ హయాంలోనే బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును మంజూరు చేయించి చాలావరకు పనులు కూడా చేయించినప్పటికీ కోమటి రెడ్డి సోదరులకు పేరు రావద్దనే పనులను పూర్తి చేయకుండా ఎన్నికలు సమీపించే సమయానికి ట్రయల్ రన్ చేయించి ప్రాజెక్టు ఘనతను దక్కించుకోవాలని చూస్తున్నారని అన్నారు. మరోసారి కోమటిరెడ్డి సోదరులను కానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను గానీ విమ ర్శించినా వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసినా ఊరుకునేది లేదని, ధీటైన సమాధాన తాము కూడా చెప్పగలమని హెచ్చరించారు.ఈ సమా వేశంలో నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి,ఐతరాజు యాదయ్య, పుల్లెంల అచ్చాలు గౌడ్, సట్టు సత్తయ్య, గాయం శ్యాంసుందర్ రెడ్డి, బింగి కొండయ్య, కొంపెల్లి సైదులు, వేముల సత్తయ్య, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, ఎండి.అజీజ్, భరత్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఐతరాజు వెంకన్న, లింగాల రాములు, వెంకటాచారి, అశోక్, తెలుసూరి నర్సింహ్మా, పుల్లెంల లింగయ్య, జిల్లా చింటు, శివ తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

*చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలో బిఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఆరెగూడెం,చిన్నకాపర్తి, బోయగుబ్బ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సిఎంగా కెసిఆర్, ఎమ్మెల్యేగా చిరుమర్తి హ్యాట్రిక్ సాధించాలని మొక్కులు

*చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త:*



తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించి కెసిఆర్ మళ్ళీ సిఎం కావాలని నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్య గెలవాలని కోరుతూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నకిరేకల్‌నియోజకవర్గ నాయకులు పొలిమెర నవీన్, శ్రీధర్, రవి, నవీన్‌లు తిరుపతి అలిపిరి పాదాల నుండి ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన తిరుమల చేరుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం ప్రత్యేక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకొని వేడుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ఎంతో మంది జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు.

## మన చేతుల్లోనే...మన ఓటు

**ఓటు ఉందో లేదో చరవాణిలోనే చెక్ చేసుకోండిలా...**

*చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త:*



సాధారణంగా ఓటరు తుది జాబితా ప్రకటించిన తర్వాత ఓటర్లు తమ ఓటును పరిశీలించుకోవడం అవసరం. అయితే తీరిక లేని ప్రస్తుత పరిస్థితుల్లో చాలా మంది పరిశీలించుకోవడం లేదు.కొన్ని చోట్ల ఓటరు జాబితా అందుబాటులో ఉండడం లేదు. పోలింగ్ రోజు ఓటు వేసేందుకు వెళ్లి ఓటు లేదని ఇబ్బందులు పడటం, అధికారులతో వాగ్వాదం చేయడం వంటివి చూస్తుంటాం. అలాంటి పరిస్థితి రాకుండా ముందుగానే చూసుకోవడం మంచిది. ఒక వేళ ఓటు లేకపోతే ఇప్పటికే నమోదు చేసుకున్నవారు నవంబర్ 10 వరకు ఎన్నికల అధికారులు పేర్లు పరిశీలించుకోవాలని సూచించారు. జాబితా కోసం ఎక్కడికి వెళ్ళే పని లేకుండా చేతిలో ఉన్న చరవాణి ద్వారా తెలుసుకోవచ్చు. గూగుల్‌లో ఎలక్టోరల్ సెర్చ్ ఈసిఐ గౌ.ఇన్ వెబ్ పేజీలో రాష్ట్రం,జిల్లా నియోజకవర్గం ఎంపిక చేసుకొని మీ పేరు లేదా ఫోన్ నెంబర్ లేదా, ఓటరు ఎపిక్ నెంబర్ నమోదు చేస్తే మీ పేరు ఉందో లేదో ఇట్టే తెలిసి పోతుంది.

## కాంగ్రెస్‌పార్టీ ఇంటింటి ప్రచారం

*చిట్యాల,నవంబర్ 04, ప్రభాతవార్త:*

చిట్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని ఆపార్టీ అభ్యర్థి వేముల వీరేశం నిర్వహించారు. అంతకుముందు స్థానిక శివాలయంలో ఏఐసిసి అబ్జర్వర్ ఫర్వేజ్,శాసనమండలి మాజీవైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్, డిసిసిఅధ్యక్షులు శంకర్‌నాయకులతో కలిసి స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ కాలనీ నుండి పలు పార్టీల నాయకులు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, రేముడాల లింగస్వామి, మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, పేరేపల్లి సర్పంచ్ అంతటి వెంకటేశ్‌గౌడ్, చేపూరి యాదయ్య, పాల శివ, రెండాల మధు, జిట్టా చిన్నస్వామి, కొసనం అశోక్, జంపాల వెంకన్న, ఇబ్రహీం, మెట్టు మనోహర్,అద్దెల లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ముగిసిన కబడ్డీ పోటీలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త*



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి.పురుషుల విభాగంలో ఎన్జీ కళాశాల నల్లగొండ ప్రథమ స్థానం , ఎంకేఆర్ గవర్నమెంటు డిగ్రీ కళాశాల దేవరకొండ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో స్పోర్ట్స్ కార్యదర్శి డా॥జి.ఉపేందర్ రెడ్డి, యునివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్లు డా॥మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర పిడిలు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్నే తీసుకురావాలి


*నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, 17 శాతం లోపు తేమ మరియు తాలు లేకుండా తూర్పాల పట్టాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతులతో మరియు కమిటి సభ్యులతో మాట్లాడారు.ఎఫ్ఏక్యూ ధాన్యం మాత్రమే కొనాలని కమిటీకి సూచించారు.ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి యడవెల్లి గిరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి లియాఖత్ అలి మొహమ్మద్, మరియు పిఏసిఎస్ సిబ్బంది రాము, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడ్ మండల శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు బూత్ అధ్యక్షులు సమావేశం

*గుర్రంపోడ్, నవంబర్ 04, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య బూత్ అధ్యక్షులు మరియు శక్తి కేంద్రం ఇంచార్జిలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ బిజెపి అభ్యర్థి కంకణాల నివేదిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ కొందరు నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు కానీ మీలాంటి యువత, కార్యకర్తలు మాకు ఎంతో ముఖ్యమైన వారు మీరు అందరూ కార్యకర్తలు గ్రామలో సైనికుల కృషి చేయలి మరియు ప్రజలందరికి మోడీ ఇస్తున్న పథకాల గురించి తెలియపరచగలరు.మన నియోజక వర్గంలో వారసత్వ రాజకీయాన్ని మరియు అవగాహనలేని నాయకులు నియోజకవర్గాన్ని ఏమీ అభివృద్ధి చేయగలుగుతారు అని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, మన్నెం రంజిత్ యాదవ్, వినోద్, పృధ్వి, కొండల్, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్, రఘు, మల్లిఖార్జున్, శ్రీను, ప్రమోద్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మతి భ్రమించి మాట్లాడుతున్న కోమటిరెడ్డికి మరోసారి గుణపాఠం చెప్పాలి : కూసుకుంట్ల

**చౌటుప్పల్, నవంబర్ 4 ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజల తిరస్కరణకు గురైన రాజగోపాల్‌రెడ్డి మతి భ్రమించి రోజుకో మాట.. పూటకో పంతాతో వ్యవహారిస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని లక్కారంలో ఆయన శనివారం పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో బాణా సంచాలు కాల్చి స్వాగతం పలికారు. ప్రజా ఫౌండేషన్ చైర్మన్ ఆకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వంద మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2018 మునుగోడు ప్రజలకు మాయ మాటలు చెప్పి గెలిచిన రాజగోపాల్‌రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చేసిందేమి లేదన్నారు. నిధులు ఇవ్వడం లేదని అసత్య ప్రచారం చేస్తూ రూ.18 వేల కోట్ల కాంట్రాక్టు కోసం బిజెపిలో చేసి ప్రజలపై పెనుభారం మోపారన్నారు. ఉప ఎన్నికల్లో తనను ఆశీర వ్వదించారని, మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి తనకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్



చింతల దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు, ముత్యాల ప్రబాకర్‌రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశం, కొలను శ్రీనివాస్‌రెడ్డి, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, కానుగు బాలరాజు, ఊదరి వెంకటేష్ మహాజన్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో..?

### ఉత్కంఠ వీడేది ఎప్పుడు

### అధిష్టానం చూపు దామన్న వైపా, లేక పటేల్ వైప

### అయోమయంలో కార్యకర్తలు

**పెన్‌పహాడ్, నవంబర్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పారంభమైన అప్పటి నుండి సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో అని పార్టీ అభిమానులకు కార్యకర్తలకు ఎదురుచూపులే మిగిలాయి. ఎమ్మెల్యే టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి ఒకవైపు ఎదురు చూస్తుండగా మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అదిష్టానం తనకే సీటు కేటాయిస్తుందని ఎదురుచూస్తున్నారు. ఇరువురి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుండగా ఏఐసీసీ అదిష్టానం ఇప్పటికే రెండు దాపాలుగా కొంతమందికి అభ్యర్థులకు బీఫామ్ కోసం సీట్లు కేటాయించడం జరిగింది. మూడోసారి మరో 19 అబ్యర్తుల స్థానాలకు సీట్లు కేటాయించాల్సి ఉండగా రోజుకు రోజు రేపు మాకు అంటూ కార్యకర్తలకు తనకంటే తనకే నని ఇరువురు పోటీలు ఉన్న అభ్యర్తులు ఎదురుచూస్తుండగా గతంలో నాగులు మార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా పనిచేసిన దామన్నకే ఈసారి కూడా తనకే సీటు దక్కుతుందని రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి





కార్యకర్తలు నాయకులు చెప్తుండగా పోయిన ఎన్నికల్లోనే సీటు దక్కుతుందని ఆశించిన పటేల్ రమేస్‌రెడ్డి అప్పుడు సీటు దక్కకపోవడంతో పాటు ఇప్పుడు టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డికి సన్నిహితుడు కావడంతో ఈసారి సీటు పటేల్‌కే దక్కుతుందని ఆయన అభిమానులు కార్యకర్తలు నాయకులు చెప్తున్నారు. గత నెల 22 నుండి సూర్యాపేట కాంగ్రెస్ అబ్యర్థి ఎవరోనని ఎదురుచూస్తున్న కార్యకర్తలకు ఇంకా నిరాశే మిగిలింది బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల అబ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తుండగా ఈ నెల 3 నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికలో ఉత్కంఠ వీడేది ఎప్పుడు సీటు ఎవరికి దక్కునుందోనని కార్యకర్తలు అయోమయాలు పడ్డారు. ఇకనైనా కాంగ్రెస్ అదిష్టానం ఈ ఉత్కంఠకుక తెరదింపి వెంటనే అభ్యర్థిని ప్రకటించాలని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# డిజిటల్ లావాదేవీలపై నిఘా

### బ్యాంకు ఖాతాలపై నజర్

**చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త:** ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పేటిఎం, ఫోన్‌పే, గూగుల్‌పే లతో పాటు పలు రకాల యూపిఐ యాప్స్ ద్వారా నగదు పంపిణీ జరుగుతుంది. ఇది పట్టణాల్లోనే కాకుండా గ్రామస్థాయిలోనూ ఎక్కువగా సాగుతోంది. ఎన్నికల ప్రచారం ప్రారంభంకావడంతో ఓటర్లను ప్రలోభపెట్టడానికి రాజకీయ నాయకులు వివిధ మార్గాలలో తమ ప్రయత్నాలు ప్రారంభించారు. డబ్బు మద్యంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు రాజకీయ నేతలు వేస్తున్న ఎత్తుగడలను అడ్డుకునేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎన్నికల ప్రచారం ప్రారంభంకావడంతో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు చేతులు మారుతుంది. జిల్లాలో పోలీస్‌లు చేపట్టే తనిఖీలలో రోజు ఎక్కడో చోట సరైన ఆధార పత్రాలు లేని డబ్బులను స్వాదీనం చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్ది పోలీస్‌ల తనిఖీలు మరింత విస్తృతమైతే డబ్బుల తరలింపు కష్టతరం కానున్న నేపథ్యంలో ముఖ్య నేతలకు, ఓటర్లకు బ్యాంకు ఖాతాలకు నగదు నేరుగా పంపిణీ చేస్తే దొరికిపోతామని భావించే నాయకులుడిజిటల్ విధానంను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు నిఘా పెట్టారు. ఈ వ్యాలెట్‌లో రూ.5లక్షల వరకు జరిగే లావాదేవీల ఖాతాలపై ఆదాయ పన్ను శాఖ ఆరాతీస్తోంది. పెద్ద మొత్తంలో ఈ తరహా లావాదేవీలు జరిగే ఆయా ఖాతాదారులనుంచి వివరణ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, వారి బంధువులు, స్నేహితులు బ్యాంకు ఖాతా వివరాలు నివేదించాలని ఇప్పటికే ఎన్నికల సంఘం కోరింది.

## పోలింగ్ బూత్‌లో గరిష్టంగా 1400 మంది ఓటర్లే ఎందుకంటే?

**చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు తెలుసుకోవాల్సిన చాలా విషయాలు ఉంటాయి. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ ఒకదానికొకటి అనుసంధానంగా పని చేస్తాయి. ఇందులో ఈవీఎంల పాత్ర ప్రధానమైనది. ప్రతి పోలింగ్ బూత్‌లో గరిష్టంగా 1400 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూస్తారు. ఎందుకు ఈనెంబర్‌ను పరిమితం చేస్తారంటే ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియలో వినియోగిస్తున్న ఈవిఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లకు అనుసంధానించి ఉండే వీవీ ప్యాట్‌లో థర్మల్ పేపర్‌ను పొందుపరుస్తారు. ఈపేపర్ 1500 స్లిపులను మాత్రమే ముద్రించగలుగుతుంది. 25.5ఓల్ట్స్ బ్యాటరీతో పనిచేసే వీవీప్యాట్‌లో ఓటు ఎవరికి వేసిందనేది డిస్‌ప్లేలో కనిపిస్తుంది. ఇందులో వంద వరకు పేపర్ స్లిపులు పోలింగ్ రోజు మాక్ పోలింగ్ ప్రక్రియకు ఉపయోగిస్తారు. అందుకే ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1400 మంది ఓటరు మాత్రమే ఉండేలా ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకుటుంది.

# సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే మా లక్ష్యం



### యాదాద్రీషుని సేవలో లిమ్స్ హాస్పిటల్ బృందం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని శనివారం లిమ్స్ హాస్పిటల్ డాక్టర్‌ల బృందం దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సువర్ణ పుష్పార్చన, వేదాశీర్వచనంలో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో ప్రొఫెసర్ యశోదర హెచ్‌వోడీ లిమ్స్ హాస్పిటల్ శంషాబాద్, మేనేజింగ్ డైరెక్టర్ డా.రామరాజ్, సీనియర్ లాప్రోస్కోపిక్ సర్జన్ లిమ్స్ హాస్పిటల్, సీఈవో డా.విశ్వనాధన్, సీనియర్ కార్డియాలజిస్ట్ డా. స్మితరామరాజ్, సీనియర్ గైనకాలజిస్ట్ లిమ్స్ హాస్పిటల్, డాక్టర్ గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ పల్మనాలజిస్ట్ లీమ్స్ హాస్పిటల్ శంషాబాద్, డా.మార్కండేయులు చిల్డ్రన్ స్పెషాలిస్ట్, డా.జనార్ధన్‌తో పలువురు డాక్టర్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్‌లు మాట్లాడుతూ .. ఈ నెల తొమ్మిదో తేదీన శంషాబాద్‌లో నూతన హాస్పిటల్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే తమ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. వైద్యో నారాయణ హరి అని, ఆ భగవంతుని సాక్షాత్కారం ఉండడం వల్లనే తాము ఈ స్థాయికి చేరుకున్నామని, ఎంతోమంది సామాన్య ప్రజలకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని, అతి తక్కువ ఖర్చులో ఇవ్వగలుగులుతన్నామని తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి చాలా మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం కూడా అందించామని, ఎన్నో మెడికల్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో ఇప్పటి వరకు లిమ్స్ హాస్పిటల్ మూడు బ్రాంచులు కొనసాగుతున్నాయని, ఈ నెల తొమ్మిదవ తారీఖున శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు నందు లిమ్స్ హాస్పిటల్ నాలుగవ బ్రాంచ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.





## వంగాల స్వామిగౌడ్ దశదిన కర్మలో పాల్గొన్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**వలిగొండ, ప్రభాతవార్త :** మండలంలోని నెమలికాల్వ గ్రామానికి చెందిన వంగాల స్వామిగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం నిర్వహించిన అంత్యక్రియల్లో మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, స్థానిక జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డ, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంగాల భిక్షపతిగౌడ్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పలెలన రవి, వంగాల వెంకన్న, మాజీ జడ్పీటీసీ మొగిళ్ళ శ్రీనివాస్, బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, వంగాల రోహిత్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు గూడూరు శ్రీధర్‌రెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి, మద్దెల సందీప్, కొమిరెల్లి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, రేగు మల్లేశం, మాజీ హై కోర్టు న్యాయమూర్తి వంగాల ఈశ్వరయ్యగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**పార్టీ శ్రేణుల్లో పెరిగిన జోష్.. కాంగ్రెస్‌నుండి గులాబి గూటికి**

**ఆహ్వానించిన మంత్రి జగదీష్‌రెడ్డి, రవీంద్రకుమార్, బిల్యానాయక్**

**దేవరకొండ,4నవంబర్,ప్రభాతవార్త :** నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని , అంతేకాకుండా అద్భుతమైన మేనిఫెస్టోతో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరిగిందని విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు బిల్యానాయక్‌లు అన్నారు.శనివారం పట్టణంలోని రవీంద్రకుమార్ నివాసం వద్ద దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని డిండి మండలం దాసరి నెమలిపురి గ్రామానికి చెందిన 20కుటుంబాలు , దేవరకొండ మండలంల కర్నాటిపల్లి సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరి తిరిగి గులాబి గూటికి చేరారు.అదేవిదంగా దుబ్బతండా కాంగ్రెస్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 200ల కుటుంబాలు, వద్యా తండా గ్రామానికి చెదిన 100 కుటుంబాలు,చింతపల్లి మండలం పోలెపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన 100కుటుంబాలు, నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామానికి చెందిన 50కుటుంబాలు, కొండమల్లేపల్లి మండల ఏపూర్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీనుండి 100మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి జగదీశ్‌రెడ్డి,ఎమ్మెల్యే



రవీంద్రకుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్‌లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ స్థాపించిన భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఉద్యమ పార్టీగా , అధికార పార్టీగా ఎంతో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. పార్టీలో చేరినవారికి సముచిత గౌరవం ఉంటుందని అన్నారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని,మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితిలో లేరని అన్నారు. పార్టీ గెలుపుకు కలిసి కట్టుగా కృషి చేయాలని , అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,భవిష్యత్తులో గ్రామాలను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు ఖాయం

## కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** పోచంపల్లి మండలంలోని పేదరావులపల్లి, కప్పరాయిపల్లి, ముక్తాపూర్, జలాల్‌పూర్, మోహన్‌నగర్, రేవనపల్లి గోస్‌కొండ, పెద్దగూడెం, జగత్‌పల్లి, దోతిగూడెంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌రెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా పర్యటించి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల విశ్వాసంతో కాంగ్రెస్‌లోకి భారీగా వరుస కడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముక్తాపూర్‌లో మహిళలు మంగళహారుతలతో ఘన స్వాగతంతో గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీకు చెందిన నాయకులు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ ఓట్ల కోసం మాయమాటలు చెబుతుందని, మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజల బతుకులు బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్‌యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమక వెంకటేష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మరీ నరసింహారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామమోహన్‌రెడ్డి, మున్సిపల్ టౌన్ అధ్యక్షుడు భారత లవకుమార్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బందారు ప్రకాశ్‌రెడ్డి, కొండమడుగు భీమయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రెండో రోజు నామినేషన్‌లు



**చండూరు,4నవంబర్, ప్రభాతవార్త :** మునుగోడు నియోజకవర్గం చండూరు ఆర్‌ఓ కార్యాలయంలో రెండో రోజు శనివారం ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. బేరి వెంకటేష్, , బొల్లేపల్లి నరేష్, ఉదారి మల్లేశం, మెగావత్ చందు, కర్నాటి వెంకటేశంగౌడ్ మొత్తం ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

**ఆర్వో కార్యాలయం ముందు 144సెక్షన్ అమలు:**

ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం అయ్యింది.ఈ నేపథ్యంలో స్థానిక గుండ్రపల్లి రోడ్‌లోఉన్న ఆర్వో కార్యాలయం ముందు 100మీటర్ల పరిధిలో పోలీసులు గట్టి బందోబస్తు , బరికేడ్‌లు ఏర్పాటు చేశారు.ఆర్వో పరిధిలోని దుకాణాలను మూసివేశారు. గతంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 2008 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అదనంగా మరో 9 పోలింగ్ కేంద్రాలు నూతనంగా ఏర్పాటు చేశారు. నగదు, బంగారం ఇతరత్రా వస్తువుల సరఫరాపై నిఘా ఉంచేందుకు మండలంలోని ఉడుతపల్లి ,మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి, మునుగోడు మండలం గూడపూర్, చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామ శివారుల్లో ప్రధాన చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు తెలిపారు. ప్రతి చెక్ పోస్టువద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. మునుగోడు నియోజకవర్గంలో 112 గ్రామాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి, అక్కడ ప్రత్యేక పోలీసులతో నిఘా పెట్టారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రెండు వీడియో బృందాలు, 9 బృందాలు పని చేస్తున్నాయి.ఆర్వో కార్యాలయం వద్ద ఇద్ద డిఎస్పీలు, ముగ్గురు సిఐలు, 8మంది ఎస్ఐలు, 40మంది పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుంది. కార్యాలయం 100మీటర్ల దూరంలో భారీ కేడ్‌లు ఏర్పాటు చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా,2,48,377 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,24,434 మహిళలు, 1,23,938 ఉన్నారు.నామినేషన్ ఫారం పూర్తి చేయడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా మునుగోడు ప్రజలు సహకరించాలని ఆర్వో దామోదర్‌రావు తెలిపారు

# మొదటి రోజు నామినేషన్ నిల్

## రెండవరోజు నాలుగు నామినేషన్లు దాఖలు



**దేవరకొండ,4నవంబర్, ప్రభాతవార్త:** దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటిరోజు శుక్రవారం నామినేషన్ నిల్‌కాగా, రెండవరోజు శనివారం నాలుగు నామినేషన్‌లు దాఖలు చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రెండు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులను ఆర్వో కార్యాలయానికి ఐదుగురు వెళ్లడానికి అధికారులు అనుమతించారు. అదేవిదంగా మధ్యాహ్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ పేరుతో ఆ పార్టీ నాయకులు నలుగురు వెళ్లి ఒక సెట్ నామినేషన్ వేశారు. మరో ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు తెలిపారు. దాదాపు ఆర్వో కార్యాలయానికి దూరంలో మిగతా నాయకుల వాహనాలను , కార్యకర్తలను , నాయకులను నిలిపివేశారు. దేవరకొండ డిఎస్పీ జి. గిరిబాబు , సిఐ నాగభూషణ్ పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన తరువాత ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అద్భుతంగా అమలు కావడం జరిగిందన్నారు.మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు.మళ్లి ఆశీర్వదిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధిలో దూసుకుపోతుందని ,భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ విజయం కొరకు అందరూ పని చేయాలి



**నాగార్జున సాగర్ గడ్డపై ఎగిరేది బిఆర్ఎస్ జెండానే : ఎమ్మెల్సీ కోటిరెడ్డి**

**త్రిపురారం,4నవంబర్, ప్రభాతవార్త:** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, వాటిని పొందిన లబ్ధిదారులతో కలిసి పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేయాలని నాగార్జున సాగర్ ఎన్నికల ఇన్చార్జ్ ,ఎమ్మెల్సీ మంకెన చిన కోటిరెడ్డి అన్నారు.శనివారం స్థానిక ఫంక్షన్ హాల్‌లోనిర్వహించిన మండల స్థాయి బూత్ కమిటిల సమావేశంలో మరో ఇన్చార్జ్ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు పార్టీ ఎన్నికల ప్రణాళికను వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ నాయకులను ప్రలోభ పెడుతుందని , వాటిని తిప్పి కొట్టి పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుని కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. అనంతరం పార్టీ అభ్యర్థి నోముల భగత్‌కుమార్ మాట్లాడుతూ గత నలభై ఏళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి జానారెడ్డి చేసిందేమి లేదని అనుభవం లేని కాంగ్రెస్ అభ్యర్థితో నియోజకవర్గ అభివృద్ధి ఎలా సాధ్యం అన్నారు. ఎన్నికల వేళ మారిన నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో ,రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆ విషయం ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కారర్యక్రమంలోజెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, పార్టీ రాష్ట్ర నాయకులు కదారి అంజయ్య, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, మండల పార్టీ అధ్యక్ష ,కార్యదర్శులు నరేందర్ ,పామోజు వెంకటాచారి, ఫాక్స్ చైర్మన్ నాగేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రాంచంద్రయ్య, గుండెబోయిన కోటేష్ యాదవ్, కామర జానయన, మడుపు వెంకటేశ్వర్లు, ఏఎంసి డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజు యాదవ్, ద్దెద రవి, సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సుశీల్ నాయక్, అడవయ్య, రమేష్‌రెడ్డి, కలగాని శ్రవణ్, పార్టీ అనుబంధ సంఘాల మండల బాధ్యులు మాద ధనలక్ష్మి, ధనవత్ కాంతారావు, చందునాయక్, దస్తగిరి,వనజ ,కవితలతో పాటు పలువురు నాయకులు , కార్యకర్తలు బూత్ కమిటి సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.




# మళ్లీ బిఅర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలి

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కోసం మళ్లీ బిఅర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మిర్యాలగూడ మండలంలోని జప్తీవీరప్పగూడెం, భల్లునాయక్‌తండా, సీత్యాతండా, అన్నారం, జటావత్‌తండా, ధీరావత్‌తండా, కొత్త సామ్యతండా, సామ్యతండా, తుంగపహాడ్, లావూడితండా, గోగువారిగూడెం తదితర గ్రామాల్లో ప్రగతియాత్ర నిర్వహించారు. అయా గ్రామాల్లోని వీధుల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని, బిఅర్ఎస్ మ్యానిఫెస్టో, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు గురించి కరపత్రాలు పంపిణీ చేశారు. వివిధ గ్రామాల్లో మహిళలు కోలాటాలు, డప్పు కళాకారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతుభీమా తరహాలోనే ప్రతి కుటుంబానికి రూ.5లక్షల భీమాసౌకర్యం కల్పించనుందని, తెల్లరేషన్‌కార్డులందరికి సన్నబియ్యం పంపిణీచేయనున్నట్లు తెలిపారు. తాను గత పదేళ్లుగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. సమగ్రాభివృద్ధి కోసం తనను మూడోసారి గెలిపించేందుకు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై



ఓటేయ్యాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మాజీ ఎంపిపి పేలప్రోలు తిరుపతమ్మ, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, గడగోజు ఏడుకొండలు, పిఎసిఎస్ చైర్మన్లు వెలిశెట్టి రామకృష్ణ, శాగం అదిరెడ్డి, సర్పంచులు పేలప్రోలు శ్రీలతహరిబాబు, అంబటి వీరారెడ్డి, సైదానాయక్, దాములూరి రంగారావు, ఎఎంసి డైరెక్టర్ యాదగిరి, ఎంపిటిసిలు, సర్పంచులు, బిఅర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం బిజెపికి ఇవ్వండి

పెద్దవూర, నవంబర్ 4 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని నాగార్జునసాగర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్యే అభ్యర్థిని శ్రీమతి కంకణాల నివేదితరెడ్డి అన్నారు. శనివారం పెద్దవూర మండలంలోని కొత్తలూరు, తమ్మడపల్లి, శిరసనగండ్ల, పెద్దగూడెం, చిన్నగూడెం గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రజలను చైతన్యవంతులు కావాలన్నారు. స్థానిక మహిళగా తనకు ప్రతి కుటుంబం నుండి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో సాగర్ నియోజకవర్గ కన్వీనర్ చనుమల వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు నారాయణరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రంజిత్‌యాదవ్, రాష్ట్ర నాయకులు శ్రీచెన్ను వెంకటనారాయణరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కంకణాల శ్రీధర్‌రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ శ్రీనుల వెంకట్‌రెడ్డ, మండల అధ్యక్షుడు శ్రీ నరసింహ, గ్రామ పార్టీ నాయకులు శ్రీయుతులు వెంకట్‌రెడ్డి, గోవింద్, శేఖర్, వెంకట్‌రెడ్డి, శేఖర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

..

త్రిపురారం,4నవంబర్,ప్రభాతవార్త:



అన్నివర్గాల సంక్షేమాన్ని కాంక్షించే కాంగ్రెస్ పార్టీతోనే అభివృధినద సాధ్యమని సీఎల్పా మాజి నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మండలంలోని దుగ్గేపల్లి గ్రామ సర్పంచ్ చిలుక స్వప్న జాన్‌రెడ్డి,సూదిని వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి.ఈ సందర్భంగా పార్టీలో చేరిన మాజి సర్పంచ్ అంజిరెడ్డి ,వార్డు సభ్యులు పోలగాని పూలమ్మ, సైదులు,రమణ,రమేష్, అక్కి సతీష్‌లతో పాటు పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని, బిఆర్ఎస్ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగక పోగా ప్రచారానికే పరిమితం అయ్యారని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్, రోడ్లు ,విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను చేసిన ఘనత తమదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఫాక్స్‌మాజి చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి అంబటి రాము, అమరేందర్‌రెడ్డి, జనార్థన్ గౌడ్, వెంకట్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, మహేష్, మల్లేష్, పాల్గొన్నారు.

## మా నాన్నకు ఓట్యేయండి ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త



బిఅర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ పలు గ్రామాలు, తండాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని మానాన్నకు ఓటేయ్యండని అభ్యర్థిస్తున్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని భల్లూనాయక్‌తండా, సీత్యాతండా, ధీరావత్‌తండా తదితర గ్రామాల్లో బిఅర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అకట్టుకున్నారు. అయన వెంట సర్పంచులు సైదానాయక్, రవినాయక్‌లున్నారు.

## బిఆర్ఎస్ విజయంలో మహిళలు సత్తా చాటాలి

త్రిపురారం,4నవంబర్, ప్రభాతవార్త:



నాగార్జున సాగర్‌లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి మహిళలు సంఘటితంగా పనిచేసి తమ సత్తా చాటాలని బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల మహిళా విభాగం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన సౌభాగ్యలక్ష్మి, సన్నబియ్యం, కెసిఆర్ బీమా, 500లకే గ్యాస్ సిలిండర్ తదితర పథకాలపై ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం మండల అధ్యక్ష కార్యదర్శులు మాద ధనలక్ష్మి, వనజ, బైరెడ్డి కవిత, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్ళచెరువు నవంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, పల్లకీసేవలు, విశేష పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మో హన కృష్ణ మాచార్యులు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొనా న్నరు.

## పేదవర్గాలకు రాజ్యాధికారం కోసం ఎన్నికల బరిలో

**విశారాధన్ మహారాజ్**

మిర్యాలగూడ, నవంబర్ 4 ప్రభాతవార్త

పేదవర్గాలకు రాజ్యాధికారం సా ధించడం కోసం ఎన్నికల బరిలో ని లుస్తున్నట్లు ధర్మసమాజ్ పార్టీ అ ధ్యక్షులు డాక్టర్ విశారాధన్ మహారాజ్ అన్నారు. మిర్యా లగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తరి యల్లయ్య గెలుపు కోరుతూ శనివారం మిర్యా లగూడలో ఏర్పాటు చేసిన బహి రంగ సభలో అయనమా ట్లాడుతూ 10శాతం కూడా లేని అగ్రకులాలకు పది ంజకీయపార్టీలు సర్వసంపదలున్నాయని, 90శాతం ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీల కోసం ధర్మ సమాజ్ పార్టీ ఒక్కటే ఉందన్నారు. పేదలకు రాజ్యాంగం



కల్పించిన వజ్రాయుధం ఓటు ఒక్కటేనని ఈ ఓటుని మద్యం, మాంసం కోసం తాకట్టు పెట్టవద్దన్నారు. అగ్రకుల పెత్తనాన్ని ప్రశ్నించడం కోసం అన్ని వర్గాల ప్రజలు డిఎస్పీ అభ్యర్థి యల్లయ్యను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి రాజశేఖర్, మాడ్గుపల్లి, దామరచర్ల మండలాల అధ్యక్షులు నగేష్, సైదులు, కన్వీనర్ వెంకటేష్, మిర్యాలగూడ మండల బాధ్యులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సింహ్మారెడ్డి

మిర్యాలగూడ క్రైం,నవంబర్ 4 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దామరచర్లకు చెందిన కందూల నర్సిoహ్మారెడ్డిని నియమిస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటూ పార్టీకి చేసిన సేవలను గుర్తిస్తూ నాగా ర్జునసా గర్‌లోని జానారెడ్గి నివాసంలో నర్సిoహ్మారెడ్డికి నియామకపత్రాన్ని అందజ శారు. ఈ సందర్భంగా



నర్సిoహ్మారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు కేటాయించేందుకు సహకరించిన కార్యదర్శి రఘువీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రపతి అవార్డు గ్రహీత రామానుజాచార్యులు మృతి

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 4 ప్రభాతవార్త

ఉత్తమ ఉపాధ్యాయుడు రా ష్ట్రపతి అవార్డు గ్రహీత, ల యన్స్‌క్లబ్ నల్లగొండ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ ముడుంబై రా మా నుజాచార్యులు శనివారం మి ర్యాలగూడలో గుండెపోటుతో మృతి చెందారు. విద్యావేత్తగా, సామాజిక సేవకుడిగా పేరు ప్రతిష్టలు పొందిన ముడుంబై మృతి పట్ల మిర్యాలగూడ ఎ



మ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, పలువురు పట్టణ ప్రముఖులు, లయన్స్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. అమెరికాలో ఉన్న అయన కుటుంబ సభ్యులు వచ్చిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

# కారు గుర్తుతోనే నిజమైన సంక్షేమం

ఆలేరు, నవంబర్ 4, (ప్రభాతవార్త):

సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక ఇబ్బందులను దూరం చేసిన ప్రభుత్వం కారు గుర్తు ప్రభుత్వం అని మరోసారి కారు గుర్తు ప్రభుత్వాన్ని ఏర్పర్చుకునేలా చేయాలని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున ఆలేరు మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, ముందుగా మొదటి వార్డులో ప్రచారం నిర్వహిస్తుండగా తేనె తీగలు దాడి చేయడంతో కార్యకర్తలు పరుగులు తీశారు. అనంతరం 11వ వార్డులో ప్రచారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ఆలేరు పట్టణంను సుందర పట్టణంగా తీర్చి దిద్దామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, వెంకటేస్, ఏఎంసీ వైస్ చైర్మన్ పొరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, కుండె సంపత్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, జంపాల దశరథ, మురళి, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ఎస్కే మహ్మమద్, కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, బేతి రాములు, వస్పరి బాలయ్య, కుల్ల వెంకటేష్, పల్లె మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి నవంబర్ 4 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోరాట ఫలితమే ఒక కిలో తరుగు తగ్గింపు

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 (ప్రభాతవార్త)



రైతు సంఘాల పోరాట ఫలితమే ఒక బస్తా తూకంలో 2 కేజీల తరుగును ఒక కేజీకి తగ్గించడం జరిగిందని రైతు సంఘాల నాయకుడు, ఆయకట్టు పరిరక్షణ కమిటి కన్వీనర్ మేకల నాగేశ్వరరావు అన్నారు. తరుగు కేజీకి తగ్గించడం పట్ల రైతు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేసి శనివారం రైస్ మిల్లర్స్ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ తీసుకున్న నిర్ణయం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా బస్తాకు ఒక కేజీ తరుగు మాత్రమే తాలు, మట్టి వంటి వాటి కింద తీస్తారని రైతులు గమనించాలని వారు కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసిన ఏఐసిసి సభ్యులు వెంకటేశ్వర్లుకు ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీను, రైతు సంఘాల నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, కాకి అజయ్, దుగ్గి బ్రహ్మం, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, ఎడ్ల విజయ్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చక్కెర వీరారెడ్డి, జక్కుల రమేష్, భిక్షం, చందర్‌రావులతోపాటు రైస్ మిల్ అధ్యక్షులు పొలిశెట్టి నర్సింహరావు, గెల్లి అపారావు, గజ్జ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట

ఆలేరు, నవంబర్ 4, (ప్రభాతవార్త):



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని ఆలేరు నియోజకవర్గం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ కార్యవర్గ సభ్యులు సోమ్ వీరరాజు, ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి సుధాకర్ హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బీసీ నాయకునికి సీఎం ప్రకటించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందని, ఆలేరు గడ్డపై కాషాయం జండా ఎగరడం ఖాయమని అన్నారు. అనంతరం సంఘమిత్ర సేవా సమితి అధ్యక్షులు పొట్ల సంపత్‌కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు బడుగు జహంగీర్, దుసరి రాఘవేంద్ర, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి దయ్యాల కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తా


### - ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 (ప్రభాతవార్త)



రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షన్ సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని నల్లగొండ ఎంపి, హుజూర్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి నలమాదఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో వారిని కలిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు ఉన్న సంతోషం, సౌకర్యాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలోలేని విషయం గమనించాలన్నారు. గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన ఐఆర్,పెండింగ్ బకాయిలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు ఎంపి ఉత్తమ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈవో దేవదానం, కెవిఎన్.మూర్తి, వీరారెడ్డి, చంద్రశేఖర్ తదితరులున్నారు.

# సూర్యాపేట వార్త



## రెండవ రోజు ఒకే నామినేషన్

ఆలేరు, నవంబర్ 4, (ప్రభాతవార్త):



ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో భాగంగా స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శనివారం రోజున నామినేషన్ల ప్రక్రియ రెండవ రోజున విద్యార్థి రాజకీయ పార్టీ అభ్యర్థి బుగ్గ శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేశారు. రెండవ రోజున ఒకే నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల రిటైనింగ్ అధికారి వీరారెడ్డి తెలిపారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరింస్తామని పేర్కొన్నారు.

## భర్త కోసం సతి ప్రచారం

ఆలేరు, నవంబర్ 4, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ కేంద్రంలో 7వ వార్డులో మైత్రి కాలనీలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య గెలుపు కోసం తన సతీమణి బీర్ల అనిత శనివారం రోజున ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తా శమంతకరెడ్డి, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యసాగర్, ముదిగొండ శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, కుళ్ల నర్సింహులు, వల్లపు ఉప్పలయ్య, పోరెల సతీష్, ఎస్సి సెల్ అధ్యక్షులు నీలం వెంకటస్వామి, ఎగ్గిడి యాదగిరి, జూకంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ఆలేరు, నవంబర్ 4, (ప్రభాతవార్త):



ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో, శనివారం ఆలేరు పురపాలక సంఘం, బహదూర్ పేట మాజీ గ్రామశాఖ అధ్యక్షులు వట్టిపల్లి లక్ష్మణ్, మాజీ బహదూర్ పేట పాల చైర్మన్ కుల్ల జహంగీర్, దొంతుల లక్ష్మయ్య, బర్మ, కిష్టయ్య, సత్తయ్య, సిద్దులు, కృష్ణమూర్తితో పాటు బహదూర్ పేట యువకులు బర్మ శేఖర్, కమ్మంపల్లి శివకుమార్, పరుశరాములు, ఎల్లేష్, ప్రశాంత్, కరుణాకర్, శివసాయి, టీఆర్ఎస్ పార్టీ నుండి పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి బీర్ల ఐలయ్యని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

రేపు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రేపు మండలంలోని వాసాలమర్రి, రామిశెట్టిపల్లి, కొండాపురం శ్రీనివాసపురం, గోపాలపురం, నాగాయపల్లి, నాగయ్యపల్లితండా, చిన్నలక్ష్మాపూర్, మాదాపూర్ గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని గడప గడపకు తిరిగి వివరించాలని అన్నారు. అన్ని గ్రామాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తెజస్వినిఖిల్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి,



ఇమ్మడి మల్లప్ప, రామోజీ నాయక్, ఆలేరునియోజకవర్గ సేవాలాల్ సంఘం అధ్యక్షుడు భూక్య రవీందర్‌నాయక్, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏశబోయిన రాజయ్య, ఉపసర్పంచ్ సీతరాజు, నాయకులు కల్లూరి నరసింహారెడ్డి, మేకల బాలకృష్ణ, శ్రీనివాస్, చాడ గోపాల్‌రెడ్డి, అన్నారం రాజు, కనక నాగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కారులో సమ్మతి విపక్షాల్లో అసమ్మతి

**గుండాల, ప్రభావార్త :**

ఆలేరు నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీలకు అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రచారం ముమ్మరం చేశారు. అయితే గులాబీ ఏతలు సమిష్టిగా ముందుకు సాగుతుండగా, హస్తం, కమలంలో అసమ్మతి సెగలు తగ్గని వాతావరణం కనిపిస్తుంది. ప్రచారంలో భారాస, కాంగ్రెస్ అభ్యర్థులు ముందున్నారు. కాంగ్రెస్, భాజపాలో బుజ్జగింపుల పర్వం కొనసాగుతుంది. నామపత్రాలు సమర్పణ శుక్రవారం నుండి ప్రారంభం అయ్యింది. భారాసలో ఐక్యత రాగం ఉండడంతో ఎమ్మెల్యే గొంగిడి సునీల మహేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అగ్రనేతలందరూ పని చేస్తున్నారు. ఇటీవల ఆలేరులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ ముఖ్య అతిధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు పాల్గొని ఆలేరు సునీతామహేందర్‌రెడ్డి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుడు వలె పనిచేయాలని పిలుపునిచ్చారు. విపక్షాలు చేసే అసత్య ఆరోపణలు తిప్పి కొట్టలంటూ పార్టీ కార్యకర్తలకు జోష్ నింపేలా సీఎం కేసీఆర్ ప్రసంగాలు కొనసాగించారు. ఇదే సందర్భంగా నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించి ఎన్నికల శంఖారావు పూరించారు. పార్టీ శ్రేణులంతా కలిసిపోయి ప్రచారాన్ని పరుగులు పెట్టించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, భాజపాల్లో కొత్త అభ్యర్థులు కొత్త కావడంతో ప్రచారంలో బీఆర్ఎస్‌కు కొంత కలిసి వచ్చిన వాతావరణం కనిపిస్తుంది. ఇటీవల మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిలు బీఆర్ఎస్‌లో చేరి, విజయానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాసులు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆలేరు నియోజకవర్గం నుండి టిక్కెట్ ఆశించి భంగపడ్డ నేతలంతా వాతావరణం కనిపిస్తుంది. వారిని మెప్పించి తన గెలుపుకు సహకరించాలని బీర్ల ఐలయ్య విశ్వప్రయత్నాలు చేసినట్లు సమాచారం. గత అక్టోబర్ 29న ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ఆశించిన స్థాయిలో జన సమీకరణ జరగడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపినట్లు అయ్యింది.

# నామినేషన్ వేయిస్తానంటూ ఒక పార్టీతో ..విత్ డ్రా చేయిస్తానంటూ మరొక పార్టీతో

## -రోడ్డు రోలర్ గుర్తుపై లక్షల్లో డీల్ డిమాండ్
## -పోలీసులకు చేరిన రహస్య సమాచారం

**గుండాల, ప్రభాతవార్త :**

రోడ్డు రోలర్ గుర్తుపై పటీ చేయిస్తా అంటూ ఒక పార్టీ వైపు .. వేసిన నామినేషన్ విత్ డ్రా చేయిస్తానని మరో పార్టీ వైపు ఒక రాజకీయ పార్టీకి చెందిన కీలక నాయకులు గత వారం రోజులుగా పావులు కదిపే ప్రయత్నిలు ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న కోణంలో ఒక పార్టీ బడా నాయకులు వివిధ హోదాల్లో పదవులు అనుభవించి రోడ్డు రోలర్ గుర్తులతో నామినేషన్ దాఖలు చేయిస్తానంటూ విపక్ష పార్టీలకు చెందిన కీలక నేతలతో గత రెండు రోజుల క్రితం రహస్య ప్రాంతంలో సమావేశమై చర్చలు జరిపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. ఇందుకు పెద్ద మొత్తంలో ఆఫర్ డిమాండ్ చేయగా అందుకు సదరు విపక్ష పార్టీ నుండిపోటీ చేసే అబ్యర్థి తరుపున కీలక నాయకుడు చర్చలు జరిపిన నాయకులు అంత మొత్తంలో ఇవ్వలేమంటూ రూ.30లక్షలు వరకు బేరసారాలు సాగించినట్లు తెలుస్తుంది. ఒక వైపు రోడ్డు రోలర్ గుర్తు వస్తే తమకు చెందిన ఓట్లు గండి కొట్టే అవకాశాలు ఉన్నాయని, సదరు వ్యక్తిని విత్ డ్రా చేయించే బాధ్యత నాదేనంటూ అధికార పార్టీ నాయకులతో ఇదే వ్యక్తి రహస్యంగా సమావేశమై పెద్ద మొత్తంలో డీల్ డిమాండ్ చేసినట్లు తెలుస్తుంది. ఒకవైపు విపక్ష పార్టీల నేతలతో రోడ్డు రోలర్ గుర్తు వచ్చేలా చేస్తే మీకు కలిసి వస్తాడంటూ విపక్ష పార్టీ నేతలతో ఆఫర్ డీల్ చేస్తూనే అదే సదరు వ్యక్తి మరోవైపు అధికార నేతలతో రోడ్డు రోలర్ అభ్యర్థి నామినేషన్ విత్‌డ్రా చేయిస్తానంటూ నమ్మబలుకుతూ జేజేలు నింపుకోవడానికి లక్షల్లో ఆఫర్ డీల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకే వ్యక్తి రెండు వైరుధ్య పార్టీలతో డీల్ ఆఫర్ చేస్తున్న సమాచారం ఆలస్యంగా అధికార పార్టీ నాయకులకు, విపక్ష పార్టీల నేతలకు చేరినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గత నాలుగు రోజులుగా రోడ్డు రోలర్ గుర్తు రాకుండా చేస్తాంటూ అధికార పార్టీ నేతలతో లాబీయింగ్ నడుపుతూనే మరోవైపు అదే గుర్తు బ్యాలెట్ గుర్తులు వచ్చేలా అభ్యర్థిని పోటీ చేయిస్తానంటూ లక్షల్లో ఆఫర్ డీల్ చేసిన వ్యక్తి బాగోతంపై అటు పోలీసు యంత్రంగానికి చేరడంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. అధికార పార్టీ, విపక్ష పార్టీలతో రోడ్డు రోలర్ గుర్తుపై పెద్ద మొత్తంలో ఆఫర్ డీల్ చేస్తూ లక్షల రూపాయలు గుంజాలనే లాబీయింగ్ చేస్తున్న రాజకీయ నేత సైతం ఒక పార్టీలో కీలక వ్యక్తిగా చలామణి అవుతుండడం విశేషం.

# ధర్మారం మాజీ సర్పంచ్ కుమారుడికి కంచర్ల నివాళి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

మండలంలోని ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు చిన్నయ్య చిన్న కుమారుడు గోవిందు విజయ్ కుమార్(45) గుండె డు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రా మకృష్ణారెడ్డి శనివారం విజయ్ కుమార్ మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించి వారి




కటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు రాములు, నరేష్, లక్ష్మణ చారి, నరేందర్ గౌడ్, బిక్షం, యాదగిరి, మధు తదితరులు పాల్గొన్నారు.

# డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వేసిన ముసుగును తొలగించాలని వినతి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఎలక్షన్ కోడ్‌లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ముసుకు వేయడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ముసుకు



తొడగడం విషయాన్ని స్థానిక తహసీల్దార్‌కు డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ విగ్రహానికి ముసుకు తీపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గుమ్మిడెల్లి పరుశురాములు, ప్రధాన కార్యదర్శి అన్నదాసు, మచ్చగిరి, ఇటికాల నరేష్, పందుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు ఆధ్వర్యంలో నాగాయపల్లితండా, దత్తాయపల్లి గ్రామాల్లో బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామాల్లో ఒక్కొక్క బూత్‌కు 10 నుండి 15 మంది చొప్పున కమిటీని ఏర్పాటు చేసినట్లు, ఇట్టి కమిటీ సభ్యులు గ్రామంలో ప్రతి ఓటర్‌ను కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించాలని కోరారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలని కమిటీ సభ్యులు గ్రామస్తులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలుగుల వెంకటేశ్వర్లు, పలుగుల భూపాల్,పోగుల శ్రీనివాస్, పోగుల నరసింహులు, పలుగుల శ్రీనివాస్, పలుగుల యాదగిరి, రాజు, మల్లేశం, జనార్ధన్, భిక్షపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఆలేరు నియోజకవర్గంలోని రాజాపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు మండలంలోని తిమ్మాపురంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో రాజాపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, రాజాపేట సర్పంచ్ ఆడపు ఈశ్వరమ్మ శ్రీశైలం, నాయకులు లక్ష్మణ్, శ్రావణ్, బాలయ్యలతో పాటు కార్యకర్తలు చేరారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**గుండాల, ప్రభాతవార్త :**

గొర్రెల మేకల పెంపకందారులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. శనివారం గుండాలలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ .. 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకం ఏడేళ్ళు గడిచినా పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జిల్లాలో గొర్రెలు రాని 13,000 గుండాల మండలంలో 836 మంది లబ్ధిదారుల ఖాతాలో నగదు బదిలీ చేయాలని మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెల పంపిణీ పథకం అమలులో ప్రభుత్వానికి పారదర్శకత, చిత్తశుద్ధి లేకపోవడం వల్ల అమలులో విఫలమైందని విమర్శించారు. సంవత్సర కాలంగా గొర్రెలకు డీవార్మింగ్ నట్టల మందు తాపడం లేదని అన్నారు. మండలంలో పశువైద్యశాలలో పనిచేస్తున్న వెటర్నరీ సిబ్బంది గొర్రెల కాపరులకు అందుబాటులో ఉండడం లేదని అన్నారు. 559 జీవో ప్రకారం ప్రభుత్వ భూములను మేత కోసం కేటాయించాలని, వృత్తిరీత్యా ప్రమాదాల్లో చనిపోయిన గొర్రె కాపరులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఉచిత గొర్రెల భీమా పథకం అమలు చేసి చనిపోయిన గొర్రె ఒక్కంటికి రూ.10వేల నష్టపరిహారం, 50 సంవత్సరాల కలిగిన వారికి ఆసరా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘాలు ఎన్ని ఉన్నా జీఎంపీఎస్ మాత్రమే గొల్ల కురుమల సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.

# బెల్ట్ షాపులపై ఎక్సైజ్ విస్తృత దాడులు

## 60 బీర్లు, 140 లిక్కర్ బాటిళ్లు స్వాధీనం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఎక్సైజ్, డిటిఎఫ్ సూర్యాపేట ఎన్‌ఫోర్స్‌మెంట్ నల్లగొండ వారు సంయుక్తంగా శనివారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన కాశాని అరవింద్ సారా తరలిస్తుండగా పట్టుకున్నామని అతని వద్ద నుండి 10 లీటర్ల సారాతోపాటు హీరో గ్లామర్‌బైక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆంధ్ర ప్రాంతం బుధవడకు చెందిన గుగులోతు చిన్న అనే వ్యక్తి మేళ్లచెరువు నుండి ఆంధ్రకు లిక్కర్ తరలిస్తుండగా పట్టుకున్నామని అతనివద్ద నుండి 120 లిక్కర్ బాటిళ్లతోపాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. శూన్యపహాడ్‌కు చెందిన సబవాట్ శ్రీను, ధీరావత్ సూర్యతోపాటు హుజూర్‌నగర్‌కు చెందిన



బుచ్చిబాబు నుండి 60 బీర్లు, 27 లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొత్తతండా శివారులో 800 లీటర్ల బెల్లం వాష్ ధ్వంసం చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో నిందితులపై 7 కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎస్‌ఐలు వెంకన్న, దివ్య, జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగయ్య, రవి, నాగరాజు, ప్రవీణ్, నాగమణి, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుని సమస్యల పరిష్కారానికి కృషి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త*

ప్రతి కార్మికుని సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హుజూర్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు, కార్మికులు ఎమ్మెల్యే సైదిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రతి ఒక్కరికి పెద్దన్నయ్యలాగా పని చేస్తున్నానని నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి ఆదరించాలని కోరారు. కూరగాయలు, పండ్లు అమ్ముకునే కార్మికులకు నూతనగృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధికి అందరు పట్టం



కట్టాలనాన్నరు. తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మద్దం నాగేందర్, కార్యదర్శి వెంకటేశ్వర్లునాయక్, ఉస్మాన్, చాంద్‌పాషా, చంద్రు, రబ్బాని, నాగమణి, అబ్దుల్లా, వెంకన్న, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త*

సాగర్ ఆయకట్టు చివరి భూములకు తక్షణమే సాగు నీటిని విడుదల చేసి పొట్టదశలో ఉన్న వరిపంటలను కాపాడాలని అఖిలపక్ష రైతు సంఘ నాయకులు కోరారు. శనివారం ఈ విషయమై ఎన్ఎస్పీ ఈఈ శ్రీనివాస్‌కు హుజూర్‌నగర్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి రాత్రనక, పగలనక కష్టపడి పండించుకుంటున్న వరిపంట పొట్టదశలో ఉందని ఒక వారం రోజులు నీరు విడుదల చేస్తే పంటను కాపాడుకుంటారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎడమకాలువకు సాగు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు



సంఘాల నాయకులు మేకల నాగేశ్వరరావు, కొప్పోజు సూర్యనారాయణ, దుగ్గి బ్రహ్మం, కంబాల శ్రీనివాస్, కాకి అజయ్, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి, భిక్షం నాయక్, శ్రీనివాస్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు రాజీనామా కాంగ్రెస్‌లో చేరికలు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్‌కు చెందిన మాజీ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కోలపూడి దయాకర్ ఆధ్వర్యంలో 14, 15వ వార్డులకు చెందిన 150 కుటుంబాలు శనివారం ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎంపి ఉత్తమ్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపి నిధుల నుంచి 14, 15 వార్డులలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు, సిసి రోడ్ల నిర్మాణానికి రూ.20లక్షలు, స్మశాన వాటికకు రూ.10 లక్షలు మంజూరు చేశానన్నారు. అదేవిధంగా ఈ వార్డులలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సాముల శివారెడ్డి, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, కోతి సంపత్‌రెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, భాస్కర్, విజయ్, యోహాన్, మహేష్, వెంకన్న, నాగేశ్వరరావు తదితరులు



పాల్గొన్నారు. కందిబండలో చేరికలు..నియోజకవర్గంలోని మేళ్లచెరువు మండలం కందిబండకు చెందిన వార్డు సభ్యులు, యువకులు ఎంపి ఉత్తమ్ సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసికాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చిలికేశ్వరి అచ్చయ్య, పొనగండ్ల సత్యనారాయణరెడ్డి, గాయం వెంకటరెడ్డి, గడ్డం వీరబాబురెడ్డి, గడ్డం శ్రీనివాసరెడ్డి, వీరబాబురెడ్డి, శ్రీనివాసరెడ్డి, కందుల వెంకటేశ్వర్లు, చెన్నకేశవ గంగరాజు, మిట్టపల్లి చంటి, వీరస్వామి, శ్రీను, బుచ్చయ్య, దగ్గుపాటి శ్రీను, నర్సింహారావు, దస్తగిరి, మహమూద్, ఈసుబ్, బాబు, రషీద్, అక్బర్, రఫి, మాతంగి సుధాకర్, పేరుపంగు సుధాకర్ తదితరులు ఈ సందర్భంగా పార్టీలో చేరారు.

## దళితులపై దౌర్జన్యాలు అరికట్టాలి

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త*

దేశంలో దళితులపై జరుగుతున్న దాడులను, దౌర్జన్యాలను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని ప్రజా సంఘాల నాయకులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, కోట గోపి, ధూళిపాల ధనుంజయనాయుడులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కుల, మత వివక్షతలు పెరిగాయన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను నివారించాలని కోటి మంది ప్రజల డిమాండ్‌ను సంతకాల రూపంలో సేకరించి డిసెంబర్ 4న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందించే ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెమిడాల రాజు, కొదమగుండ్ల నగేష్, పల్లా వెంకటరెడ్డి, మర్రి నాగేశ్వరరావు, పొసనబోయన హుస్సేన్, శ్రీలం శ్రీను, దుగ్గి బ్రహ్మం, పున్నయ్య, శ్రీను, సైదులు, భిక్షం, శ్రీను, నారాయణరెడ్డి పాల్గొన్నారు.




## బిజెపి జిల్లా కార్యదర్శిగా కొండా హరీష్

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త*



భారతీయ జనతాపార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కొండా హరీష్‌గౌడ్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, హుజూర్‌నగర్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లాశ్రీలతారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ హైద్రాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో గత 10 సంవత్సరాలుగా పార్టీ కోసం పూర్తిస్థాయిలో పని చేశానన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభారీ రమేష్, విజయభాస్కర్‌రెడ్డి, గంగిపల్లి స్వామి, గుండెబోయిన వీరబాబు, పత్తిపాటి విజయ్, అంబళ్ల నరేష్, మస్తాన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బాలాజీనాయక్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఇస్లావత్ బాలాజీ నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేసి శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం బాలాజీనాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ఒక్క బిఆర్ఎస్ పార్టీతో నే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, కొణతం సత్యనారాయణరెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, తాళ్లూరి లక్ష్మినారాయణ, అరిబండి సురేష్‌బాబు, నవీన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలాలి

*చింతలపాలెం నవంబర్ 4 ప్రభాతవార్త*

ఈనెల 11వ తేదీన హైద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో మంద కృష్ణమాదిగ తలపెట్టిన మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభకు ప్రజలు లక్ష లాదిగా హాజరై సభను జయప్రదం చేయాలని హుజూర్‌నగర్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఇంఛార్జ్ కొండపల్లి ఆంజనేయులు అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశంమీద హైద్రాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభకు భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభ ద్వారా వర్గీకరణపై తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు అన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్‌గా బోరబోతుల సురేష్, కోకన్వీనర్‌గా అమరారపు నాగేశ్వరరావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాలచంద్ర, పెదపంగు శ్రీను, చిలక నాగేశ్వరరావు, ఒగ్గు విశాఖ, బండారు వీరబాబు, రుద్రపంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ పిడమర్తి రవిని ప్రకటించాలి

*తుంగతుర్తి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

తెలంగాణ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించి 182పైగా కేసులతో నెలలకొద్ది జైళ్లు జీవితం గడిపి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఎమె ్మల్యే అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా విద్యార్థి నాయకుడు మిట్టగడుపుల రమేష్ అన్నారు. తుంగతుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా దాకా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మిట్టగడుపుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం గడిపి తెలంగాణ అవతరణ తరువాత రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి ఈ రాష్ట్రానికి ఎనలేని సేవ చేసి రాష్ట్ర బహుజన గొంతుకగా ఎన్నో సమస్యలపై స్పందించి రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన డాక్టర్ రవికి తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినట్లయితే ఇక్కడ అత్యధిక మెజార్టీగా ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓట్లు 60వేలకు పైగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వెంటనే పిడమర్తి రవిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని తుంగతుర్తి ప్రజల పక్షాన



తరపున డిమాండ్ చేస్తున్నాం. ఆలస్యం అయినా కొద్ది ఇక్కడి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తీవ్ర అందోళనకు గురవుతున్నారని వెంటనే ఎమ్మెల్యే అభ్యర్థిగా పిడమర్తి రవిని ప్రకటించినట్లయితే ఇక్కడ ఎసీ ్స, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరాల ప్రవీణ్, తడకమళ్ళ వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, చింతకుంట్ల సైదులు, ఇమ్మడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# మూడోసారి గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయం

*తుంగతుర్తి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

తుంగతుర్తి నియోజకవర్గంలో మూడోసారి గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన తుంగతుర్తి ప్రాంతం విద్యా, వైద్యం, రవాణా, వ్యవసాయం మొదలగు అన్ని రంగాలలో వెనుకబడడమే కాకుండా కక్షలతో ఈప్రాంతం రక్తపుటేరులను పారించిన చరిత్ర కాంగ్రెస్, టిడిపి పార్టీ, కమ్యూనిస్టు పార్టీలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తుంగతుర్తి నియోజకవర్గానికి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఎమె ్మల్యే అయిన తరువాత తుంగతుర్తి నియోజకవర్గంలో రవాణా పరంగా నకిరేకల్ నుండి తానంచెర్ల నేషనల్ హైవే కావచ్చు, మానాయికుంట బ్రిడ్జి కావచ్చు, రావులపల్లి బ్రిడ్జి కావచ్చు, వంగమర్తి బ్రిడ్జి కావచ్చు, వైద్య రంగంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి కావచ్చు, ప్రతి గ్రామంలో పల్లె



దవాఖానాలు కావచ్చు, విద్యాపరంగా బీసీ, మైనార్టీ, ఎస్సీ గురుకులాలు , ప్రభుత్వ పాఠశాలలు మన ఊరు మనబడి కార్యక్రమంలో అభివృద్ధి కావచ్చు, బీడు భూములతో కరువు ప్రాంతంగా ఉన్న తుంగతుర్తికి కాళేశ్వరం జలాలు తీసుకవచ్చి సాగునీళ్లు అందించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత గాదరి కిషోర్‌కే దక్కిందన్నారు. ఇలా అనేక రంగాలలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి యువ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ తుంగతుర్తి ప్రాంత ప్రజలు మరొక మారు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఆశ్వీరదించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తుంగతుర్తిని అభివృద్ధి చేసింది నిజం ప్రజలు ఆశ్వీదించడం ఖాయమన్నారు.

---

# గెలుపు ఖాయం మెజార్టీ కోసమే పోటీ

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త*

జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన గెలుపు ఖాయమని మెజార్టీ కోసమే పోటీ అని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానం పూడి సైదిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆయన శనివారం నేరేడుచర్లలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఇటీవలహుజూర్‌నగర్‌లో జరిగిన ముఖ్యమంత్రి ఆశీర్వాద సభకు హాజరైన ప్రజానీకాన్ని చూస్తే తన గెలుపు ఖాయం అయిందనడానికి నిదర్శమని పేర్కొన్నారు. రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీ నే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరి సుఖదుఖాల్లో భాగస్వామినయ్యానని ప్రతినిత్యం ప్రజల మధ్య నే ఉంటూ పని చేస్తున్నట్లు హుజూర్‌నగర్‌లో తన కార్యాలయం తలుపులు ఎల్లప్పుడు ప్రజల కోసమే తెరిచి ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరికీ జీవితబీమా, రైతుబంధు రూ.10 వేల నుండి రూ.16వేలకు పెంపు, రైతుబంధు, గృహలక్ష్మి, అన్ని పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాల్టీలో ఇప్పటికే రూ.70 కోట్ల పనులు జరుగుతున్నట్లు మరో రూ.30కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. పని చేసే ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం మన పాలన మనమే చేసుకునే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. హుజూర్‌న గర్ నియోజకవర్గంలో ప్రతి రంగాన్ని 4 సంవత్సరాలలో రూ.4 వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు ప్రజలందరికీ ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే అవగా హన ఏర్పడిందని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో పలు వీధులో ్ల, దుకాణాలలో



ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎల్లారం గ్రామానికి చెందిన కాం గ్రెస్ పార్టీ నాయకుడు దుండిగల అంజయ ్య బిఆర్ఎస్‌లో పార్టీలో చేరగా ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. మొదట స్థానిక ప్రధాన కూడలి వద్ద నుండి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మహిళలు భారీ సంఖ్యలో డప్పు చప్పుళ్లతో కోలాటాల ప్రదర్శనతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొణతం సత్యనారాయణరెడ్డి, అరిబండి సురేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, ఎంపిపి లకుమల్ల జ్యోతిభిక్షం, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులుపెద్ద సైదులు, శాఖమూరి శ్రీకాంత్, శ్రీనివాస్‌గౌడ్, మార్కండేయ,యామిని వీరయ్య, సరిత, నాగవేణి, లలిత, తాళ్లూరు సాయి, సైదులు, రమేష్‌బాబు, కళావతి, సోమిరెడ్డి, నంది హిందుజ, చంద్రశేఖర్, ఆకుల జగతయ ్య, లచ్చిరెడ్డి, నాగరాజు, అలీ, సైదులు, రాములు, రాజేష్, సైదిరెడ్డి తదితరులు పాల్గొనా ్నరు.

---

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఫ్యాన్లు బహుకరణ

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త*

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం 4 సీలింగ్ ఫా ్యన్లను ఆ సంస్థ అధ్యక్షులు సుంకర క్రా ంతికుమార్ ప్రిన్సిపాల్ లక్ష ్మయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాటా ్లడుతూ గతంలో విద్యార్థులకు స్పోకేన్ ఇంగ్లీష్ పుస్తకాలు అంది ంచిన క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మీటింగ్ హాల్‌లో ఫ్యాన్లు లేకపోవడం వలన అసౌకర్యంగా ఉందని సహకరించాలని కోరడంతో ఫ్యాన్లను అందజేసి నట్లు తెలిపారు. కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు మరణించగా ఈ సందర్భంగా ఆయ నకు నివాళులరి ్పంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, అధ్యాపక బృందం కొప్పు రామకృష్ణగౌడ్, జింకల భాస్కర్, కాసాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# రెండవ రోజు ఒక నామినేషన్ దాఖలు

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గంలో రెండవ రోజు మరో నామినేషన్ పడి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. శనివారం దేవరకొండ జానయ్య స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. రెండవ రోజు నామినేషన్ల గడువు ముగిసే సమయానికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి.

# స్టడీ మెటిరీయల్ అందజేత

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*



తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు రూ.20 వేల స్టడి మెటీరీయల్‌ను 1983-84 పదవ తరగతి పూర్వ విద్యార్థిని ఈదునూరి విజయకుమారి ఆమె భర్త విశ్రాంత ఉపాధ్యాయులు కొడకండ్ల సోమిరెడ్డి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన రూ.20 వేల విలువైన స్టడీ మెటిరీయల్‌ను శనివారం అందజేశారు. మిగిలిన తరగతుల విద్యార్థులకు కూడా స్టడి మెటీరీయల్ లేదా ఇతర అవసరాల కొరకు మరో రూ.40 వేలు ఇవ్వడానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొడకండ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ స్టడీ మెటిరీయల్ సద్వినియోగం చేసుకోని బాగా చదివి పదవ తరగతి విద్యార్థులు 10 జిపిఏ సాధించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల శ్రేయస్సుకు ప్రదానోపాధ్యాయులు దామెర శ్రీను కృషిని అభినందించారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు దామెర శ్రీను మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటూ విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్నందుకు సొమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరన్న, వెంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముదిగొండ గ్రామ యువకులు

*దేవరకొండ (రూరల్) 04 ప్రభాతవార్త*



దేవరకొండ మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన 100 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారుడు మారుపాకల సురేష్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టి.వి.ఎన్.రెడ్డి, గోపాల్ గౌడ్, రవీందర్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి, ఇద్దయ్య, వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల గెలుపుకై శ్రేణుల విస్తృత ప్రచారం



చండూరు,4నవంబర్,(ప్రభాతవార్త): మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 1 వార్డులోని శివాలయంలో ఆ వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న , బిఆర్ఎస్ కార్యకర్తలు శనివారం పూజలు నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కౌన్సిలర్ వెంకన్న ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 1వ వార్డు యువజన నాయకులు బెల్లంకొండ వినయ్, పెంబల్ల భాను తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయంతో మునుగోడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. 1వ వార్డునుండి బిఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజార్టీ సాధించాలని అన్నారు.అనంతరం వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి కుటుంబాన్ని కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మన ఓట్లతో గెలుపు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాంగోపాల్, మైనార్టీ అధ్యక్షులు లతీఫ్‌పాషా, యువజన నాయకులు మొగుదాల రవి, యూనస్, గణపతి, అజీమ్, చరణ్, శ్రీకాంత్ ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

**8వ వార్డులో బిఆర్ఎస్ ప్రచారం:**

అదేవిధంగా పట్టణంలోగల ఎనిమిదో వార్డులో పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు.ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సంగేపు శ్రీనివాసులు, గండూరి నగేష్, దోతి చంద్రశేఖర్, గంట శ్రీనివాసులు, బోడ హనుమంతు,కారింగు గణేష్, నాగిళ్ల శంకర్, బొమ్మకంటి శ్రీనివాసులు, పులకరం వెంకన్న,భరత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ జడ్పిటిసి జాజుల

మునుగోడు నవంబర్ 4 ప్రభాతవార్త

మునుగోడు మాజీ జడ్పిటిసి, చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్యగౌడ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం మండల పరిధిలోని కిష్టాపురం గ్రామం బిఆర్ఎస్ పార్టీకి చెందిన అంజయ్య గౌడ్‌తో పాటు మరో 50 కుటుంబాలు కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా అంజయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. మునుగోడుఉప ఎని ్నక పుణ్యమంటూ చండూరులో రెవిన్యూ డివిజన్, నారాయణపురంలో గురుకుల పాఠశాల, బంజారా భవన్, చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి, మునుగోడులో సోలిపురం బ్రిడ్జి మంజూరైందంటే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం వల్లనే సాధ్యమైందన్నారు. అందుకే బిఆర్ఎస్ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పోలగోని సత్యం, విష్ణువర్ధన్‌రెడ్డి, బూడిద లింగయ్య, యాదయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీని ఆదరించండి, అభివృద్ధి చేస్తాం

-వెంకటేష్ చౌహన్

చింతపల్లి ప్రభాతవార్త:



దేవరకొండ నియోజకవర్గ ప్రజలు బీఎస్పీ పార్టీని ఆదరించి, ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే దేవరకొండను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వెంకటేష్ చౌహన్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని మాల్(గోడుకొండ్ల) పోలేపల్లి రాం నగర్, మదనాపురం, పాలెం తాండ వివిధ గ్రామాలలో భారీ ర్యాలీతో ఇంటింటి ప్రచారం నిర్వహించి గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించి ప్రజలకు వివరించారు. 2024లో బహుజన సమాజ్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బీఎస్పీతోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, యువత రాజకీయాల్లోకి రావాలని, రాబోయేది బహుజన రాజ్యమే అని యువకులు బహుజన్ సమాజ్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, కేవలం కార్యకర్తలకు పంచుతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని ఆదరించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీఎస్పీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు వారాల ఆంజనేయులు, రాజారావు, మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య, మహిళా కన్వీనర్ సహాని, లలిత, ఎర్ర యాదయ్య, హనుమా, శంకర్, సైదులు, ద్రావిడ్, నితిన్, కూర శ్రీకాంత్, మురళి, భరత్, బాలకృష్ణ, బిఎస్పి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకునే పార్టీ కాంగ్రెస్

..ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు

.... బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి

దేవరకొండ,4నవంబర్, ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డిలు అన్నారు. శనివారం పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్దిదారులంతా బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారని , కాంగ్రెస్‌లో సిఎం అభ్యర్థి ఎవరో ప్రజలకు గ్యారెంటీ ఇవ్వాలని అన్నారు. కెసిఆర్ మూడోసారి సిఎం అయితే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ఎంపిపిలు, జెడ్పీటిసిలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు నర్సమ్మ అంత్య క్రియలకు ఆర్థిక సహాయం

మునుగోడు నవంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన ఒగ్గు నర్సమ్మ అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఆమె అంత్యక్రియల కోసం శనివారం గ్రామ సర్పంచ్ తాటికొండ సంతోష సైదులు రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ నర్సమ్మ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకొండ అంజయ్య, పగిళ్ల నగేష్, రడం వెంకన్న, జేడిమడ్ల శ్రీను, జేడిమడ్ల లింగయ్య, ఎస్‌కె.ముస్తాఫా, కొంపల్లి శ్రీను, బోయపల్లి యాదగిరి, ఏరుకొండ రవితేజ, కారింగు వీరయ్య తదితరులుపాల్గొన్నారు.



# మునుగోడు వార్త

## తుమ్మడపల్లిలో ఏసిఎఫ్ శిభిరం

మర్రిగూడ,4నవంబర్, ప్రభాతవార్త:



మండలంలోని తుమ్మడపల్లి గ్రామంలో శనివారం లెప్రసి,టిబి, నోడల్ అధికారి జె. ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెప్రసి,టిబి వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని,తదితర సూచనలు చేశారు.అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండవరోజు నామినేషన్

మర్రిగూడ,4నవంబర్, ప్రభాతవార్త:




తెలంగాణ శాసన సభ ఎన్నికలలో భాగంగా రెండవరోజు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.మర్రిగూడ మండలం నుండి మునుగోడు నియోజకవర్గ అభ్యర్థిగా సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరుపున కర్నాటి వెంకటేశం గౌడ్, మెగావత్ చందునాయక్‌లు తమ నామినేషన్‌లను చండూరు ఆర్వో కార్యాలయంలో దాఖలు చేశారు.

## రామనామ మంత్రోత్సవాల మధ్య కొలువు దీరిన శ్రీసీతారామచంద్రమూర్తి

- జీవధ్వజ శిఖర ప్రతిష్టకు పోటెత్తిన భక్తజన సందోహం

గరిడేపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త



గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో నూతనంగా ఏరా ్పటు చేసిన శ్రీసీతారామ చంద్రస్వామి లక్ష్మణ ఆంజనేయ జీవధ్వజ శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా మూడు రోజులుగా సాగే ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు శనివారం భక్తులు పోటెత్తారు. 3వరోజు తెల్లవారుజామునుండే ఆలయపూజారి రాయపోలు శ్రీరామయ్య శర్మ, భద్రయ్యశర్మ, రాళ్లబండి రాజశేఖర్‌శర్మ ఆధ్వర్యంలో రామనామ మంత్రోత్సవాల మధ్య ఉదయం తెల్లవారు జామునుంచే సుప్రభాత సేవ మొదలు నూతన గుడి నిర్మాణానికి మామిడి తోరణాలతో గుడి అలంకరించుకొని విగ్రహాల ప్రతిష్ఠ, జీవధ్వజ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కీతవారిగూడెంలో నూతనంగా ఏరా ్పటు చేసిన శ్రీసీతారామచంద్రస్వామి లక్ష్మణ ఆంజనేయ జీవధ్వజ శిఖర ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి రజితతో కలిసి పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీతవారిగూడెంలో ఎన్నో ఆలయాలు నిర్మించి దైవ, ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం హర్షణీయమన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు : కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : సాధారణ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎన్నికల వ్యయ కమిటీలు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఎక్సైజ్, ఇతర శాఖలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భారత ఎన్నికల కమీషన్ నియమించిన 93 నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం, 95 నకిరేకల్ నియోజకవర్గాలకు సంతోష్‌కుమార్, 86 దేవరకొండ, 93 మునుగోడు నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సతీష్ గురుమూర్తి, 87 నాగార్జునసాగర్, 88 మిర్యాలగూడ నియోజకవర్గాలకు డిఎం నిమ్మెలు హాజరయ్యారు. ఎన్నికల జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు, వీడియో సర్వేలెన్స్ బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్ ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై 1950 టోల్‌ఫ్రీ నెంబర్, సివిజిల్ యాప్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కలెక్టర్ ఎన్నికల వ్యయ పరిశీలకులు వివరించారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలపై కూడా పకడ్బందీగా టీం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సెక్టర్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, పోలీసులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనసపై నిఘా ఉంచి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లా తరువాత నల్లగొండ జిల్లాలోనే అత్యధికంగా డబ్బులు, మద్యం ఇతర వస్తువులు పట్టుబడినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా స్వాధీనం చేసుకున్న 33కోట్ల63లక్షల7వేల930



రూపాయలు విలువ గల నగదు, ఇతర వస్తువులు 210 కేసులకు సంబందించి అప్పీళ్లను పరిశీలించి 203 కేసులు పరిష్కరించి 33కోట్ల39లక్షల29వేల930ల నగదు, వస్తువులు రిలీజ్ చేసినట్లు తెలిపారు. ఇంకా 7 కేసులు పది లక్షలకు పైబడి నగదు ఉన్నందున ఐటీ శాఖకు రెఫర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలీస్‌శాఖ ద్వారా 10కోట్ల87లక్షల58వేల490 రూపాయల నగదు, 27కోట్ల ఒకలక్ష35వేల625 బంగారం, వెండి డైమండ్స్ తదితర వస్తువులు, 62లక్షల61వేల800రూపాయలు, గంజాయి, బెల్లం, 22లక్షల85వేల769రూపాయలు మద్యం, ఇతర వస్తు రూపేనా 26లక్షల48వేల180 రూపాయలు, మొత్తం 39 కోట్ల89వేల864 రూపాయలు ఇప్పటి వరకు పట్టుబడినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అపూర్వరావు, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, ఐఆర్ఎస్ అధికారులు సంతోష్‌కుమార్, సతీష్‌గురుమూర్తి, డిఎం నిమ్మె, నోడల్ ఆఫీసర్లు, ఎక్స్పెండిచర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన వ్యయ పరిశీలకుడు సంతోష్‌కుమార్




ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతోష్ కుమార్ శుక్రవారం రాత్రి జిల్లాకు చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌లు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. 93 నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ, 95 నకిరేకల్ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకుడిగా కేంద్ర ఎన్నికల సంఘం సంతోష్ కుమార్‌ను నియమించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతోష్‌కుమార్ 8712180652 మొబైల్ నంబర్‌లో అందుబాటులో ఉంటారు. నల్లగొండ ఆర్ఓ కార్యాలయంను సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతోష్‌కుమార్ శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌తో కలిసి నల్లగొండ ఆర్ఓ కార్యాలయం సందర్శించారు. ఆర్ఓ కార్యాలయంలో సిసి కెమెరా, వెబ్‌కాస్టింగ్, ఎక్స్పెండిచర్, నామినేషన్ ప్రక్రియ విధానంను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ నియోజకవర్గ ఆర్ఓ రవి, డిఎస్పి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేసే నాయకుడిని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

*ప్రతి కుటుంబానికి చేరిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు*



బీబీనగర్, నవంబర్ 4 ప్రభాతవార్త : అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని, రానున్న ఎన్నికల్లో ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తనకు మరోసారి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి నియోజవకర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ నీరాజనం పలికారు. అంతకు ముందు పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్‌తోనే అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు, తాగునీటి కష్టాలు పోయాయని, ఇవి కేవలం కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోనే జరిగాయన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులతో భువనగిరి నియోజవకర్గంను ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం శక్తి వంచన లేకుండా పాటుపడ్డానని, మరింత అభివృద్ధి చేయడం కోసం నిరంతరం పాటుపడతానన్నారు. నియోజకవర్గంలో పంట పొలాలకు నిరు అందించేందుకు తనవంతు సహాయం చేశానన్నారు. బీబీనగర్‌లో ఎయిమ్స్ ఏర్పాటుకు బిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసిఆర్ కృషి చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎయిమ్స్ మూలంగా మేలు జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో హెల్త్ హబ్‌గా మారనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం నిరంతరం పనిచేస్తానని, తన కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలన్నారు. ట్రిపుల్ ఆర్‌కు బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, తమపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో రకమైన సంక్షేమ పథకం అందించిన ఘనత సిఎం కేసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అభివృద్ధిని చూసి ఓట్లేసి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, రాచమల్ల శ్రీనివాస్, ఆకుల ప్రభాకర్, కొలను దేవేందర్‌రెడ్డి, చింతల సుదర్శన్‌రెడ్డి, చీర ఐలయ్య, ఎండి.అక్బర్, బత్తుల శ్రీనివాస్‌గౌడ్, వాకిటి శ్రీలత చంద్రశేఖర్‌రెడ్డి, బాషబోయిన పెంటయ్య, ఇస్తారి, కడెం చంద్రశేఖర్, పంజాల రమేష్, పెంటబోయిన ఎట్టయ్య, ములగరం పాండు, చిన్నగల్ల అశోక్, జల్లి అంజయ్య, గాండ్ల బాలరాజు, ఎండి.మున్నా, ఆరుమూళ్ల రమేష్, ఆడెపు ఆంజనేయులు, చిన్నగల్ల శంకర్, మేకల మహేష్, పెంటబోయిన వేణు, దూసరి మహేష్‌గౌడ్, కడెం కుమార్, శ్రీకాంత్ తదితరులున్నారు.



## ఎన్నికల నిర్వహణలో అక్రమ రవాణా, ప్రలోభాల నివారణకు కృషి : జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే



సూర్యాపేటక్రైం, నవంబర్ 4, ప్రభాతవార్త: జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబందించి అన్ని నియోజకవర్గాల పరిధిలో పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రతి నియోజకవర్గానికి పోలీస్ నోడల్ అధికారులను ఏర్పాటు చేసి అన్ని శాఖల సంన్వయంతో ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నామని ఎస్పీ రాహుల్‌హెగ్డే శనివారం ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా తనిఖీ నిర్వహిస్తూ, 7 అంతరాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద, 7 అంతర్ జిల్లా పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తున్నాం అని అన్నారు. తనిఖీలో పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు దుస్తువులు ఎలక్ట్రానిక్ వస్తువులు, గంజాయి, మద్యం సీజ్ చేశామని అన్నారు. ఎన్నికల నిర్వహణలో అక్రమ రవాణా జరగకుండా, ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టంగా పనిచేస్తున్నాం అన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. డిజిటల్ లావాదేవీలపై మానిటరింగ్ కమిటీ పర్యవేక్షణ చేస్తుంది అని తెలిపారు. ధృవపత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదు, విలువైన వస్తువులు రవాణా చేస్తే సీజ్ చేస్తున్నాం అని తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు

*సిద్ధిపేట, సిరిసిల్లను మించి అభివృద్ధి చేస్తా*

*బిఆర్ఎస్ హామీలకు మళ్ళీ మోసపోవద్దు*

*కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి*

నల్లగొండ అర్బన్, నవంబర్ 04, ప్రభాతవార్త: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొడ పట్టణంలోని 18,19,42 వార్డులలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులతో కలిసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు.కాలనీలలో పార్టీ శ్రేణులు, ప్రజలు కోమటిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 18వార్డు అమూల్య కాలనీలో మహిళలతో కలిసి కోలాటం ఆడారు. అనంతరం గడప గడపకు వెళ్ళిప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం కాంగ్రెస్‌పార్టీ ఈసారి ఆరు గ్యారంటీ స్కీములతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను తన మేనిఫెస్టో పెట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే వీటన్నింటిని ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్‌పార్టీ అండగా ఉండి ఎన్నికలలో తనను అత్యధిక మెజార్టీతో దీవించాలన్నారు. బిఆర్ఎస్ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని కోరారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఎన్నికల ముందు మరోసారి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. తన హయాంలోనే నల్లగొండ



నియోజకవర్గ అభివృద్ధి చెందిందని అన్నారు. బిఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎలాంటి అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. ప్రజలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు లేవని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ఏస్థాయిలో ఉన్న తనకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండను మర్చిపోనని అన్నారు. సిద్ధిపేట, సిరిసిల్లను మించి అభివృద్ధిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి,18వ వార్డు కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్, 19వ వార్డు కౌన్సిలర్ గణేష్, సూరెడ్డి సరస్వతి, ఏడు దొడ్ల వెంకటరామిరెడ్డి, నాగమణి,పాశం నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.